



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 327 | ది. 13-3-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 327 | Date : 13-3-2026 | Friday | Pages : 8 | Rs.1/- |



सत्यमेव जयते

# రైతన్నకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

## 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్'

అన్నదాతకు ఏటా **రూ.20,000** ఆర్థిక సాయం

2025-26 సంవత్సరానికి రైతుల ఖాతాల్లో **రూ.8,985.41 కోట్లు** జమ

రాష్ట్రంలోని **46,85,838** మంది రైతులకు లబ్ధి

₹ రాష్ట్ర వాటా రూ.6,560.18 కోట్లు, కేంద్ర వాటా రూ.2,425.23 కోట్లు

గౌ|| భారత ప్రధాని
**శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారంతో...**

గౌ|| ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
**శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిచే**

**అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకంలో భాగంగా నేడు మూడవ విడత కింద రూ.6,000 జమ**

తేదీ & సమయం : 13 మార్చి 2026, సాయంత్రం 4 గంటలకు

బాబు సూపర్ 6

అన్నదాత సుఖీభవ



అన్నదాత సుఖీభవ పథకం - రైతన్నకు వరం

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**తిరువూరు,మార్చి 12 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాస్ ఆధ్వర్యంలో 16 వా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఘనంగా నిర్వహించారు స్వామి దాస్ వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పార్టీ జెండా ఆవిష్కరించారు కేకు కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు అనంతరం ర్యాలీగా వెళ్లి గవర్నమెంట్ హాస్పటల్లో రోగులకు బ్రెడ్ పళ్ళు అందించారు పలు రోడ్డులో ఉన్న వైయస్సార్ విగ్రహాలకు పూలదండలు వేశారు కార్యక్రమాన్ని ఉద్దేశించి స్వామి దాసు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నో ఒడిదుడుకులు ఎన్నో వ్యాయ ప్రయాసలతో కష్టపడి పార్టీని స్థాపించారు ఈరోజు పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాము నిన్ననే కాకినాడలో భారీ ఎత్తున దళిత శంఖారావం జరిగింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక ప్రభంజనం పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఆ సంక్షేమ కార్యక్రమాలు జగనన్న అమలు చేస్తుంటే దేశంలో ఉన్న 29 రాష్ట్రాలు సంక్షేమ పథకాల వైపు చూశాయి జగనన్న విద్య వ్యాప్తి కొరకు నాడు నేడు ద్వారా పాఠశాలలు మార్చిన స్థితి అదే కాకుండా విద్యార్థులకు వసతి దీవెన విద్యా దీవెన అమ్మ ఒడి ఎన్నో పథకాలు అమలపరిస్తే జగన్మోహన్ రెడ్డి గారి అమలపరిచిన ఏ ఒక్క పథకాన్ని కూడా ప్రభుత్వం ఏ పథకం అమలపర్చటం లేదు కొత్త పథకాలు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని స్వామి దాస్ మండిపడ్డారు

# విజయవంతంగా వరల్డ్ కిడ్నీ డే అవేర్నెస్ వాకథాన్

● జెండా ఊపి వాకథాన్ ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు ● కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని డాక్టర్ అమ్మన్న పిలుపు ● వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, నగర ప్రజలు ఒడ్డ సంఖ్యలో పాల్గొనడంతో విజయవంతంగా వాకథాన్ ● కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్రముఖ నటి మౌబానీ సర్కార్

**విజయవాడ,మార్చి 12 (వార్తాప్రభ) :** ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో మూత్రపిండాల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఏపీ నెఫ్రాలజిస్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిర్వహించిన కిడ్నీ హెల్త్ అవేర్నెస్ వాకథాన్ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు మాట్లాడుతూ ఆధునిక జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం వల్ల కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపాలని, ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు ఉన్నవారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో ఆరోగ్యంపై చైతన్యం కల్పించడంలో ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. అవయువ దానం పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించడం, ఆరోగ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడంతో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్న డాక్టర్ అమ్మన్న ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయులని ప్రశంసించారు. ఎగ్జిక్యూటివ్ క్లబ్ సర్వీస్ రోడ్ వద్ద ప్రారంభమైన ఈ వాకథాన్ సిద్ధార్థ మెడికల్ కాలేజ్ గ్రౌండ్స్ వరకు సాగింది. వైద్యులు, మెడికల్, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నెఫ్రాలజిస్ట్స్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. అమ్మన్న







మాట్లాడుతూ ప్రస్తుతం జీవనశైలి మార్పులు, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల కారణంగా కిడ్నీ సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం, వ్యాయామం చేయడం ద్వారా కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడమే వరల్డ్ కిడ్నీ డే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నటి, మోటివేషనల్ స్పీకర్ మౌబానీ సర్కార్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారం, క్రమం తప్పని వ్యాయామం ద్వారా అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని చెప్పారు. ముఖ్యంగా కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువత ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ టి. సాయి సుధీర్, సిద్ధార్థ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. ఏడుకొండలరావు, విజయ స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ టి. అర్జునరావు, డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ రాధిక, డాక్టర్ విఠల్, డాక్టర్ అక్కినేని మణి, తదితరులు పాల్గొన్నారు. "కిడ్నీ హెల్త్ ఫర్ ఆల్ – కేరింగ్ ఫర్ పీపుల్, ప్రొటెక్టింగ్ ది ప్లానెట్" అనే నినాదంతో నిర్వహించిన ఈ అవేర్నెస్ వాకథాన్ ప్రజల్లో కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన పెంపొందింపజేసింది.

# నగరంలో ప్రజలు అభ్యంతరం తెలిపిన చోట బ్రాందీ షాపులు, బార్ లు తొలగించండి

● సాంబమూర్తి నగర్ వాసుల పోరాటానికి సిపిఎం మద్దతు

**కాకినాడ,మార్చి 12 (వార్తాప్రభ) :** నగరంలో ప్రజలు అభ్యంతరం తెలిపినచోట బ్రాందీ షాపులు, బార్లు తొలగించాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎక్కడా లేనివిధంగా కాకినాడ నగరంలో 36 బ్రాందీ షాపులు ఏర్పాటు చేశారని విమర్శించారు. ఇవి కాకుండా 12 బార్లకు అనుమతి ఇచ్చారని తెలిపారు. గతంలో ఉన్న నిబంధనలన్నీ తుంగలో తొక్కి , మద్యం తాగించడమే లక్ష్యంగా అధికారులకు టార్గెట్ లు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వీటివల్ల ఇటీవల కాలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెరిగిపోవడమే కాకుండా, పెద్ద సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని, కొంతమంది యువకులు ప్రాణాలు పోతున్న పరిస్థితి కూడా ఉందన్నారు. ఈ ప్రభుత్వం మద్యాన్ని నియంత్రించాలి, కనీసం ప్రజలు అభ్యంతరం తెలిపిన చోట బ్రాందీ షాపులు, బార్లు తొలగించాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. తమ ప్రాంతంలో బార్ ఏర్పాటు కు వ్యతిరేకంగా పోరాడుతున్న సాంబమూర్తి నగర్ వాసులకు సిపిఎం మద్దతు ఇస్తుందని వీరబాబు ఒక ప్రకటన లో తెలిపారు.

# పరిశుభ్రతతో బోద వ్యాధి నివారణ



**అమలాపురం,మార్చి 12 (వార్తాప్రభ) :** అమలాపురం రూరల్ బండరులంక :క్యూలెక్స్ దోమల వల్లనే ఫైలేరియా (బోద వ్యాధి) వ్యాప్తి చెందుతుందని జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు అన్నారు. బోద వ్యాధి నివారణపై బండరూలంక పీహెచ్సీ ఆవరణంలో గురువారం నిర్వహిం చిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే బోధ వ్యాధి నివారణ సాధ్యమని సూచించారు. అనంతరం బోద వ్యాధిగ్ర స్తులకు కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ గౌతమీ,డాక్టర్ అమృత సబ్ యూనిట్ అధికారి ఎన్ విరామారావు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రైతు క్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

● నేడు "అన్నదాత సుఖీభవ" కు నిధులు విడుదల చేయనున్న ముఖ్యమంత్రి ● నందిగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాల ప్రసాద్



**నందిగామ,మార్చి 12 (వార్తాప్రభ) :** నేడు అన్నదాత సుఖీభవ 3వ విడత నిధులు రైతు ఖాతాలో జమ చేయబడుతుందని నందిగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు సంఘం నాయకులు అమ్మినేని జ్వాలా ప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 46.80 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 2,808 కోట్ల జమ రైతుల ఖాతాల్లో రూ. 6 వేలు చొప్పున జమ చేయనున్న ప్రభుత్వం. గన్నవరంలో నేడు జరగనున్న సభలో 46.80 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 2,808 కోట్ల నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేయనున్నట్లు జ్వాలా పేర్కొన్నారు. నియోజకవర్గానికి సంబంధించి నందిగామ మండలానికి 3.42 కోట్ల నిధులు ,చందర్లపాడు మండలానికి 6.07 కోట్ల నిధులు,కంచికచర్ల మండలానికి 3.72 కోట్ల నిధులు,వీరులపాడు మండలానికి 4.15 కోట్ల నిధులు మొత్తంగా 17 కోట్ల 36 లక్షల రూపాయలు నందిగామ మండలం అయితవరం గ్రామంలో నందిగామ శాసన సభ్యురాలు ప్రియతమ నాయకురాలు తంగిరాల సౌమ్య లాంచనంగా విడుదల చేయనున్నారన్నారు. రైతు క్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని లోటు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుట కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులు విడుదల చేయుట గురించి నందిగామ ఏఎంసి వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాల ప్రసాద్ ఈ సందర్భంగా ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

# 99 శాతం హామీలు అమలు చేసిన ముఖ్యమంత్రి మన జగనన్న





**విస్సన్నపేట,మార్చి 12 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పట్టణ వైసీపీ పార్టీ అధ్యక్షుడు ఎన్వి కుటుంబరావు, మండల పార్టీ అధ్యక్షులు దుర్గారావు ఓలేటి, ఎంపీపీ గద్దల మల్లయ్య, గ్రామ సర్పంచి సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు లచే వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేకు కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. మాట తప్పని మడిమ తిప్పని వ్యక్తి వైఎస్ జగన్మోహన రెడ్డి అని తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని మించిన తనయుడుగా ముఖ్యమంత్రిగా ఎన్నికలకు ముందు ప్రజాసంకల్పయాత్ర లో ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ నవరత్న పథకాల హామీలను ప్రకటించిన వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఎన్నికైన అనంతరం 20 19 నుండి 20 24 సంవత్సరం వరకు మేనిఫెస్టోలో పొందుపరిచిన అమ్మ ఒడి ట్యాబులు విద్యా కానుక గోరుముద్ద ఇంగ్లీష్ మీడియం డిజిటల్ బోధన ఆరోగ్యశ్రీ ఆరోగ్య ఆసరా విలేజ్ క్లినిక్కు ఫ్యామిలీ డాక్టర్ 17 కొత్త ప్రభుత్వం మెడికల్ కళాశాలల నిర్మాణాల ఆలోచన, జగనన్న ఆరోగ్య సురక్ష జగనన్న విద్యా దీవెన పూర్తి ఫీజు రీయంబర్స్మెంట్ జగనన్న వసతి దీవెన జాబు ఓరియెంటెడ్ గా కరికులంలో మార్పులు నాడు నేడు స్కూలు, ఆసుపత్రులు విప్లవాత్మకమైన మార్పులు అక్క చెల్లెమ్మల పేరిట పేదలకు ఇంటి స్థలాలు ఇల్లు నిర్మాణం చేయూత కాపు నేస్తం ఈ బీసీ నేస్తం, డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు సున్నా వడ్డీ రుణాలు వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీతా డప్పు కళాకారులకు హెచ్ఐవి బాధితులకు తల సేమియా వ్యాధిగ్రస్తులకు పక్షవాత పీడితులకు సచివాలయ వ్యవస్థని సంధానంగా గ్రామ వాలంటీర్లచే ప్రతి నెల మొదటి తేదీనే సూర్యోదయంకు ముందు తలుపు తట్టి పింఛను అందించిన చరిత్ర జగనన్నదేనని అన్నారు. 99% మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను ప్రజలకు అందించిన ముఖ్యమంత్రి వరల్డ్ అని చెప్పారు. మౌలిక వసతులు సుపరిపాలన లక్ష్యంగా పోర్టులు,ఫిషింగ్ హార్బర్లు,ఎయిర్పోర్టులు,ఇండస్ట్రియల్ కారిడార్లు గ్రామ గ్రామాన సచివాలయాలు ఏర్పాటు రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు, 4 లక్షల పైగా ఉద్యోగాలు ఇదంతా ఒకే ఒక్కడు జగనన్నకే సాధ్యమైంది అన్నారు. ఐదేళ్ల కాలంలో 2019 నుండి 2024 వరకు విద్యా వైద్యం వ్యవసాయం మహిళా సాధికారికత సామాజిక భద్రత అభివృద్ధి తదితర అంశాలపై దృష్టి పెట్టి 16 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆనాడే ఆయన పునాదులు వేశారని గెలిచిన ఓడిన 40 శాతం ఓటు బ్యాంకు చెక్కు చదవకుండా ఉండటం భారతదేశ చరిత్రలో చెప్పితే చేస్తాడు అనే మాటకు బ్రాండ్ అంబాసిడర్ గా ఒక జగన్మోహన రెడ్డికి సాధ్యమైందని వారు తెలియజేశారు. 13వ తేదీ శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు వైసీపీ పార్టీ కార్యాలయం అతిరథ మహారథుల సమక్షంలో జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, తిరువూరు నియోజకవర్గ పరిశీలకులు తంగిరాల రామిరెడ్డి, తిరువూరు వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాస్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ నల్లగట్ల సుధారాణి, రాష్ట్ర వైసిపి పార్టీ కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి లతోపాటు జిల్లా నియోజకవర్గ మండలం గ్రామం స్థాయి పదవులు నిర్వహించే నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు హాజరు కానున్నారని అందరికీ ఆహ్వానం తెలియజేసినట్లు వారు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

● రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టిన కారు ● మరో ఇద్దరికి గాయాలు ● కారు డ్రైవర్ అతివేగమే ప్రమదానికి కారణం





**మైలవరం,మార్చి 12 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడిక క్కడే మృతి చెందిన ఘటన మైలవరం పట్టణం లోని పాత ఎన్ ఎస్ పి కాలనీ వద్ద 30వ జాతీయ రహదారిపై గురువారం ఉదయం చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం చంద్రగూడెం గ్రామ శివారు సబ్జపాడు గ్రామానికి చెందిన చాట్ల వెంకటేశ్వరరావు (69) మైలవరం పట్టణంలోని సిటీ యూనియన్ బ్యాంక్ లో సెక్యూర్టీ గార్డు పనిచేస్తున్నాడు. బుధవారం వెంకటేశ్వరరావు విధులు ముంగించుకొని టి వి ఎస్ ఎక్స్ ఎల్ మోపెడ్ పై ఇంటికి వెళ్తుండ గా అదే సమయంలో వి ఎం బంజర నుంచి గుంటూరు వెళుతున్న కారు అతి వేగంగా వస్తూ టి వి ఎస్ ఎక్స్ ఎల్ ను ఢీ కొట్టింది. దీంతో తీవ్ర రక్త గాయలతో వెంకటేశ్వరరావు అక్కడిక క్కడే మృతి చెందాడు. కారు అదుపు తప్పి రహదారి పక్కన బడ్డీ హోటల్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదం లో హోటల్ నడుపుకుంటున్న భావన బుషి, అదే సమయంలో టిఫిన్ కోసం బడ్డీ వద్దకు టి వి ఎస్ ఎక్స్ ఎల్ పై వచ్చిన జి.కొండూరు గ్రామానికి చెందిన కట్టా ఏసుబాబు కు దెబ్బలు తగిలాయి. స్థానికుల సమాచారంతో స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని మైలవరం ప్రభుత్వ ఆస్పత్రి కి తరలించారు. మృతుడు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# "స్త్రీ శక్తి"పై జగన్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారహిత్యం

● గత పాలనలో పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలా..?

● మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామి





**నందిగామ,మార్చి 12 (వార్తాప్రభ) :** బస్సు టికెట్ చార్జీలను పెంచారని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనడం పచ్చి అబద్ధం, అసత్య ఆరోపణలు అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామి మండిపడ్డారు. గురువారం పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి విడుదల చేసినవా ప్రకటనలో వీరస్వామి పై విధంగా పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ పొందిన సంక్షేమ పథకం శ్రీ శక్తి పథకం అని అది సక్రమంగా అమలు కావడం లేదని జగన్ పేర్కొనడం అతని బాధ్యతరాహిత్యానికి వీరస్వామి తెలిపారు. ప్రభుత్వం బాధ్యతతో ఈ పథకాన్ని అమలు చేస్తుంటే జగన్మోహన్ రెడ్డికి కడుపు మండుతుందని, ఈర్ష, ద్వేషాలు నిన్న వెల్లబుచ్చారని, ఈ పథకం ద్వారా ప్రతి మహిళలకు ప్రతినెల రూ 2000 మేర లబ్ధి చేకూరుతుందని ప్రకటనలో వీరంకి పేర్కొన్నారు. ఇప్పటివరకు సుమారు గా 50 కోట్ల మంది రాష్ట్రంలో మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. ఎక్కువగా ప్రయాణం చేసే ఐదు రకాల బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నరని వీరాస్వామి హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ హాయంలో ఒక్క కొత్త బస్సు కూడా కొనుగోలు చేయలేదని గత ప్రభుత్వంన్నీ తీవ్రంగావిమర్శించారు. కూటమి ప్రభుత్వం సుమారు 1450 కొత్త బస్సులను కొనుగోలు చేసి ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో ఆర్టిసి ఎదుర్కొన్న అనేక సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. ఆర్టీసీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు మహిళల సాధికారిక ప్రజా రవాణా బలోపితం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అనీ శ్వీరాస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నెలకుదిటి నాగేశ్వరరావు, గరిమెడి సురేష్, బందారు రోశయ్య, పెమ్మసాని శ్రీనివాసరావు, శేఖర్ మరియుదాసు మరియు నాయకులు పాల్గొన్నారు.

# రేపు 1వ వార్డులో 'స్పెషల్ శానిటేషన్ మెగా డ్రైవ్'

- పాల్గొననున్న మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది మరియు SHG గ్రూపులు



**నూజివీడు,మార్చి 12 (వార్తాప్రభ) :** పట్టణంలోని 1వ వార్డు పరిధిలో గల ఎం.ఆర్. అప్పారావు కాలనీలో నేడు (శుక్రవారం, మార్చి 13) భారీ ఎత్తున 'స్పెషల్ శానిటేషన్ మెగా డ్రైవ్' నిర్వహించనున్నట్లు మున్సిపల్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6:00 గంటల నుండి 10:00 గంటల వరకు ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగనుంది. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి నిర్వహిస్తున్న ఈ మెగా డ్రైవ్లో మున్సిపల్ అవుట్సోర్సింగ్ మరియు పర్మినెంట్ సిబ్బందితో పాటు, వార్డు సచివాలయం సిబ్బంది, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (SHG) సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.


# నూజివీడు ఆర్జీయూకేటీ (IIIT) ఇన్-చార్జ డైరెక్టరుగా ఆచార్య ఎస్.ఎస్.ఎస్.వి. గోపాలరాజు

● అభినందనలు తెలిపిన అధికారులు, అధ్యాపక బృందం



**నూజివీడు,మార్చి 12 (వార్తాప్రభ) :** రాజీవ్ గాంధీ నాలెడ్జ్ టెక్నాలజీస్ విశ్వవిద్యాలయం (RGUKT) నూజివీడు క్యాంపస్ నూతన ఇన్-చార్జ్ డైరెక్టరుగా సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఆచార్య ఎస్.ఎస్.ఎస్.వి. గోపాలరాజు నియమితులయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ డైరెక్టరుగా పనిచేసిన ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్ శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టరుగా బదిలీ కావడంతో, ఆచార్య గోపాలరాజు ఈ కీలక బాధ్యతలను స్వీకరించారు. ఆచార్య గోపాలరాజు గతంలో ఆర్జీయూకేటీ రిజిస్ట్రారుగా, అడ్మిషన్స్ కన్వీనరుగా, నూజివీడు క్యాంపస్ డైరెక్టరుగా రెండుసార్లు సేవలందించిన అపార అనుభవం కలిగి ఉన్నారు. అంతేకాకుండా జె.ఎన్.టి.యు కాకినాడ అకడమిక్ కౌన్సిల్ మెంబరుగా, కృష్ణా యూనివర్సిటీ బిల్డింగ్ కమిటీలో యూజీసి నామినేటెడ్ మెంబరుగా కూడా పనిచేశారు. నూజివీడు క్యాంపస్ సివిల్ ఇంజనీరింగ్ హెచ్ఓడీగా కూడా వీరు బాధ్యతలు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన ఆచార్య గోపాలరాజును పరిపాలనాధికారి డా. లక్ష్మణరావు, అకడమిక్ డీన్ డా. సాదు చిరంజీవి, ఫైనాన్స్ ఆఫీసర్ డా. శ్రీనాథ్, డీ.ఎస్.డబ్ల్యూ డా. రాజేష్, డా. దుర్గాభవాని తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపస్ డైరెక్టరుగా అపార అనుభవం ఉన్న వ్యక్తి నియమితులు కావడం పట్ల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# నేడు ప్రజా సమస్యల పై ఏం.ఎల్. ఏ. ప్రజా దర్బార్... టీడీపీ నేత చింతల..



**పెనుగంచిప్రోలు,మార్చి 12 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు లోని మండల పరిషత్ కార్యాలయం లో మన శాసనసభ్యులు శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య సమక్షంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రజా సమస్యల పరిస్కారం కొరకు ప్రజా దర్బార్ కార్యక్ర మాని నిర్వహించ నున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య తెలిపారు.. ప్రజలు వారి సమస్యలు పై వారి ఆధార్ కార్డు సిరాక్స్ తో వారి సమస్యలు అర్జీ రూపంలో తెలియ జేయాలని కోరారు...





# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 327 | ది. 13-3-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 327 | Date : 13-3-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


## జిల్లాలను ప్రమోట్ చేయండి...
# పెట్టుబడులను ఆకర్షించండి

- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో కలెక్టర్లకు ర్యాంకింగులిస్తాం
- కమిట్మెంట్... కన్విన్స్... కో-ఆపరేట్
- పెట్టుబడులను రాబట్టేందుకు కలెక్టర్లకు 3c ఫార్ములాను నిర్దేశించిన ముఖ్యమంత్రి
- అమరావతిలో క్రియేటీవ్ సిటీ, హిందూపూర్‌లో ఎలక్ట్రానిక్ సిటీ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు ప్రకటన
- 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో పెట్టుబడులు, టూరిజం శాఖలపై సీఎం సమీక్ష







**అమరావతి,మార్చి 12 (వార్తాప్రభ) :** పెట్టుబడులు రాబట్టడం ఆయా శాఖలకు సంబంధించిన అంశంగా కాకుండా... జిల్లా కలెక్టర్లు కూడా బాధ్యతగా తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు పెట్టుబడులు రాబట్టుకునేలా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల్లో పెట్టుబడులను రాబట్టేలా కలెక్టర్లు కమిట్మెంట్‌తో పెట్టుబడిదారులను అన్వేషించి... పెట్టుబడులు పెట్టేందుకు కన్విన్స్ చేసి... ముందుకు వచ్చిన వారికి పూర్తిగా కో-ఆపరేట్ చేయాలంటూ జిల్లా కలెక్టర్లకు 3జ ఫార్ములాను సీఎం చంద్రబాబు నిర్దేశించారు. 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజున ముఖ్యమంత్రి వివిధ అంశాలపై సమీక్షించారు. పెట్టుబడి, టూరిజం శాఖలపై జరిగిన చర్చలో సీఎం కీలకాంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ సందర్బంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..." రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను వేగంగా గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాలి. పెట్టుబడులను ఆకర్షించేలా జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి. పెట్టుబడులు వస్తే... స్థానికంగా యువతకు ఉపాధి, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ప్రాంతాలను ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ పేరుతో అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ రీజియన్‌కు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, అమరావతికి పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్, తిరుపతి రీజియన్ కు ముఖేష్ కుమార్ మీనా బాధ్యత వహిస్తారు. రీజియన్ల వారీగా పరిశ్రమలు, పెట్టుబడులు, ఆయా ప్రాంతాల ఆర్ధికాభివృద్ధి బాధ్యతను ఈ అధికారులు తీసుకుంటారు. పెట్టుబడులపై ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షించి ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేందుకు తక్షణం చర్యలు చేపట్టాలి. అనుమతులు వేగంగా ఇవ్వటంతో పాటు భూ కేటాయింపులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరిగేలా చూడాలి. పరిశ్రమలకు నీటిని ఇస్తేనే వేగంగా ఉత్పాదన ప్రారంభిస్తారు. ఓర్వకల్లులో పారిశ్రామిక క్లస్టర్ రూపకల్పన చేశాం. ఇప్పుడు ఎయిర్ పోర్టు లాంటి మౌలిక సదుపాయాలు కూడా వచ్చాయి. ఇప్పుడు భవిష్యత్తులో ఓ మేజర్ పారిశ్రామిక హబ్ గా మారుతుంది. కడప జిల్లాలో కొప్పర్తి కూడా ఆ పారిశ్రామిక క్లస్టర్ గా తయారు కావాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**పెట్టుబడులపై జిల్లాల్లోనూ సమావేశాలు పెట్టాలి..**

"పెట్టుబడులపై జిల్లాల్లో కూడా సమావేశాలు నిర్వహించాలి. పెట్టుబడులు రాబట్టేందుకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంపై జిల్లాల వారీగా ర్యాంకులిస్తాం. 2019-24లో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. అమర్ రాజా కంపెనీ తిరుపతిలో కార్పోరేట్ ఆఫీస్ పెట్టింది... వారినీ గత పాలకులు పారిపోయేలా చేశారు. 2014-19లో పరిశ్రమలకు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం వేరే అవసరాలకు వాడేసింది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీని బెంగళూరుకు పోటీగా తీర్చిదిద్దాం. మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాం... ఎకో సిస్టం కల్పించాం. ఇప్పుడు ఆ ఫలితాలు హైదరాబాద్ అనుభవిస్తోంది. ఇప్పుడు రాష్ట్రం మొత్తం అదే తరహా ఎకో సిస్టం ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా జిల్లాల్లో పరిశ్రమలు రాకుంటే ఆ జిల్లాల్లో టూరిజం ప్రమోట్ చేయాలి... లేదా ఐటీని ప్రమోట్ చేయాలి... ఎంఎస్ఎంఈలు ప్రమోట్ చేయాలి.. అగ్రికల్చర్ ప్రమోట్ చేయాలి. ఇలా ఏదో ఒక రంగంలో ఆయా జిల్లాలకున్న ప్రత్యేకతలను, అనుకూలతలను దృష్టిలో పెట్టుకుని ఆయా రంగాల్లో అభివృద్ధి చేయాలి. జిల్లాలకున్న అడ్వాంటేజీలను ప్రమోట్ చేసి పెట్టుబడులను ఆకర్షించాలి. పెట్టుబడులు పెట్టేవారందరూ తమ దగ్గరకే రావాలని జిల్లా కలెక్టర్లు... మంత్రులు అనుకోకూడదు. పెట్టుబడులు పెట్టే వారెవరో గుర్తించి వారిని కలెక్టర్లు, మంత్రులు సంప్రదించే పరిస్థితి రావాలి. ఇదే విధంగా హైదరాబాద్ ను ప్రమోట్ చేయడం వల్లే ISB వచ్చింది. జిల్లాల్లో వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాలు, తలసరి ఆదాయం ఎంతమేర పెంచాం అన్నదానిపై జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలి. తదుపరి సమావేశం నుంచి ఏ జిల్లా కలెక్టర్ ఎంతమేర పరిశ్రమల్ని ప్రోత్సహించారన్న దానిపై సమీక్షిస్తాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే లాంటి ఇన్ఫ్రా ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

## చిన్నప్పటి నుంచి నాకు సినిమాలంటే చాలా ఇష్టం: రేవంత్ రెడ్డి

- హైటెక్ సిటీలో నెట్‌ఫ్లిక్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ రావడం అంటే సాక్షాత్తు హాలీవుడ్ ఇక్కడికి వచ్చినట్టే అన్న సీఎం
- నెట్‌ఫ్లిక్స్‌కు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని హామీ



**హైదరాబాద్,మార్చి 12 (వార్తాప్రభ) :** హైదరాబాద్‌ను గ్లోబల్ కంటెంట్ హబ్‌గా మార్చే దిశగా మరో భారీ అడుగు పడింది. ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ తన 'ఐలైన్ స్టూడియోస్' గ్లోబల్ విజువల్ ఎఫెక్ట్స్, వర్చువల్ ప్రొడక్షన్ హబ్‌ను హైటెక్ సిటీలో ప్రారంభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ... హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ రావడం అంటే సాక్షాత్తు హాలీవుడ్ ఇక్కడికి వచ్చినట్లే అని అన్నారు. నెట్‌ఫ్లిక్స్‌తో కలిసి పనిచేయాలనే తన కల నేడు నిజమైందని సంతోషం వ్యక్తం చేశారు. నెట్‌ఫ్లిక్స్ సంస్థకు ఇది ఇండియాలో రెండో కార్యాలయం అని చెప్పారు. ఫోర్త్ సిటీగా పిలుస్తున్న 'ఫ్యూచర్ సిటీ'లో నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ కార్యాలయం ఏర్పాటుకు కావాల్సిన భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని... ఈ సంస్థకు తమ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. తెలంగాణ అంటేనే బిజినెస్ అని, ఇక్కడ పెట్టుబడులకు పూర్తి రక్షణ ఉంటుందని భరోసా ఇచ్చారు. తనకు చిన్నప్పటి నుంచి సినిమాలు అంటే చాలా ఇష్టమని ముఖ్యమంత్రి తెలిపారు. తన చిన్నప్పటి బ్లాక్ అండ్ వైట్ టీవీలు, వీసీఆర్‌ల నుంచి నేడు 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్', 'కల్కి' వంటి అంతర్జాతీయ స్థాయి సినిమాల వరకు వచ్చిన మార్పులను సీఎం గుర్తుచేసుకున్నారు. చెన్నై నుంచి టాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తెచ్చిన ఎన్టీఆర్, ఏఎన్నార్‌ల కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, హీరో రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ప్రతినిధులు, పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల గ్యాస్ కొరత - మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,మార్చి 12 (వార్తాప్రభ) :** పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా, భారతదేశానికి గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడి వంటగ్యాస్, కమర్షియల్ సిలిండర్ల కొరత తీవ్రమైంది. ఈ సంక్షోభం వల్ల హోటళ్లు, రెస్టారెంట్లు మూతపడుతుండగా, సామాన్యులు గ్యాస్ బుకింగ్స్, డెలివరీలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనితో వంట కోసం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కేంద్ర ప్రభుత్వం నిమ్మకుండినట్లు వ్యవహరిస్తుంది. రాష్ట్రం నుండి 8 మంది ఎంపీలు ఉన్నారు.ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు రాష్ట్రానికి సరిపడ గ్యాస్ తీసుకురాలేకపోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషించాలి. గతంలో ఉక్రెయిన్ - రష్యా యుద్ధాన్ని ఆపమని చెప్పిన నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇప్పుడెందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది. గ్యాస్ ఇప్పటికిప్పుడు కొరత లేకున్న వంట గ్యాస్ కి సంబంధించి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్యాస్ విషయంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకుంటామని కేంద్ర ప్రభుత్వం నుండి నిర్దిష్ట ప్రకటన ఎందుకు రావడం లేదు. గ్యాస్ కొరత లేనప్పుడు గ్యాస్ ధరలు ఎందుకు పెంచారో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు సమాధానాలు చెప్పడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. గ్యాస్ తో పాటు భవిష్యత్తులో ఎరువుల కొరత సంభవించే అవకాశం ఉందని వ్యవసాయ రంగ నిపుణులు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగాలి గ్యాస్ కొరత నివారించాలి. ఎరువుల కొరత రాకుండా చూసుకోవాలన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్యాస్ సరఫరా పెంచాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని మంత్రి పేర్కొన్నారు. అయితే కేంద్రం రాష్ట్రాల అవసరాలను పరిగణలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకోవడం వల్ల సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం గ్యాస్ సరఫరాలో ఏర్పడిన అంతరాయాల వల్ల రవాణా రంగం, చిన్న వ్యాపారాలు మరియు గృహ వినియోగదారులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటోందని ఆయన చెప్పారు.రాష్ట్రానికి అవసరమైన గ్యాస్ సరఫరా పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి డిమాండ్ చేశారు. రాష్ట్రాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గ్యాస్ పంపిణీపై స్పష్టమైన విధానాలు తీసుకురావాలని ఆయన కోరారు. ప్రజల ప్రయోజనాలను కాపాడటం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కేంద్రం సహకరిస్తే సమస్యకు త్వరగా పరిష్కారం లభిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు..

## ఏపీలో మైనింగ్ ఆదాయం 27 శాతం వృద్ధి: ముకేశ్ కుమార్ మీనా

- రూ.4,000 కోట్ల లక్ష్యానికి చేరువలో వసూళ్లు... ఎన్ఓసీల జారీ వేగవంతం చేయాలని కలెక్టర్లకు సూచన



**అమరావతి,మార్చి 12 (వార్తాప్రభ) :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025--26)లో ఆంధ్రప్రదేశ్‌లో మైనింగ్ ఆదాయం 27 శాతం వృద్ధి సాధించిందని గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. గురువారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మైనింగ్ రంగం స్థిరంగా అభివృద్ధి దిశగా సాగుతోందని పేర్కొన్నారు. మైనింగ్ రంగానికి సంబంధించిన గ్రాస్ వ్యాల్యూ యాడెడ్ (జీవీఏ) కూడా 15.74 శాతం వృద్ధి సాధించిందని, గతేడాది రూ.29,344 కోట్లుగా ఉన్నది ఈ ఏడాది రూ.33,956 కోట్లకు పెరిగిందని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా రూ.3,320 కోట్ల ఆదాయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఫిబ్రవరి నెలాఖరు నాటికి రూ.2,654 కోట్లు వసూలు చేసినట్లు మీనా తెలిపారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డి ఎం ఎఫ్), మెరిట్ అమౌంట్లు, సెక్యూరిటీ డిపాజిట్లు వంటి పద్దులను కలుపుకుంటే మొత్తం రూ.4,000 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటికే రూ.3,331 కోట్లు వసూలైనట్లు చెప్పారు. జిల్లాల వారీగా మైనింగ్ ఆదాయం, ఎన్ఓసీల జారీపై కూడా సమీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు. లక్ష్యంలో 80 శాతం కంటే తక్కువ ఆదాయం సాధించిన గుంటూరు (61%), వైఎస్సార్ కడప (64%), అన్నమయ్య (69%), చిత్తూరు (69%), నంద్యాల (73%), పల్నాడు (74%) జిల్లాల కలెక్టర్లు మైనింగ్ ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా మైనర్ మినరల్ పాలసీ--2025 కింద భవన నిర్మాణ సామగ్రి, గ్రానైట్ లీజులకు సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో ఎన్ఓసీల జారీలో ఆలస్యం జరుగుతోందన్నారు. మొత్తం 1,788 దరఖాస్తులు రాగా అందులో 1,125 ఇంకా క్లియర్ కావాల్సి ఉందని చెప్పారు. కలెక్టర్లు తరచుగా సమీక్షలు నిర్వహించి ఎన్ఓసీల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల్లో కనీసం 50 శాతం క్లియర్ చేసినా మూడు నెలల్లోనే దాదాపు రూ.100 కోట్ల ప్రీమియం ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. నిర్ణీత గడువులోగా అనుమతులు ఇవ్వకపోతే స్వయంచాలకంగా ఆమోదం లభించేలా 'డీమ్డ్ ఎన్ఓసీ' విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపారు. కొత్త మైనింగ్ బ్లాకుల వేలం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం గురించి కూడా మీనా వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలోనే 10 మేజర్ మినరల్ బ్లాకులను విజయవంతంగా వేలం వేశామని, ఈ నెలాఖరుకు వాటి సంఖ్యను 20కు పెంచనున్నట్లు తెలిపారు. మైనింగ్ బ్లాకుల వేలంలో దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ టాప్--4లో నిలిచిందని చెప్పారు. అయితే వేలానికి ముందు అవసరమైన భూముల వర్గీకరణ (ల్యాండ్ క్లాసిఫికేషన్) నివేదికలు పంపడంలో పల్నాడు, కడప, నెల్లూరు, విజయనగరం జిల్లాల్లో జాప్యం జరుగుతోందని, రెండు వారాల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేసి నివేదికలు పంపాలని అధికారులను కోరారు. రాష్ట్రంలో ఎక్కడా ఇసుక కొరత రాకుండా చూడాలని, అక్రమ రవాణా మరియు అధిక ధరలకు అమ్మకాలను అరికట్టేందుకు సప్లై పాయింట్లు, చెక్ పోస్టుల వద్ద పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు.

**మహారాజశ్రీ విజయవాడ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

ఓ.ఎస్.నెంబర్. 682/2023

బిట్వీన్ :

ఐసిఐసి బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ
రిప్రజెంటెడ్ బై జిపిఏ హోల్డర్, విజయవాడ

--------వాది

మరియు

రాంబాబు కొక్కిలిగడ్డ.
తండ్రి కె.నాగేశ్వరరావు,
నివాసం : డోర్ నెం.26-33-27,
ఎటి అగ్రహారం,ఎస్.బి.ఐ. పైన,
గుంటూరు-522004

--------ప్రతివాది

పై నెంబరు దావా నందు పైన తెలిపిన ప్రతివాదికి దావా సమన్లు అందజేయు నిమిత్తం ది.01-04-2026వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాది వాయిదా రోజు ఉదయం గం.10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల వారి పరోక్షమందు సదరు పై దావా తీర్మానము కాబడునని ఇందుమూలముగా తెలియచేయుటమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము)**
**వాయిదా తేది : 01-04-2026**

ఇట్లు
**కునుకు రాజశేఖర్**
వాది తరపు అడ్వకేట్
గాంధీనగర్,
విజయవాడ-520003

### దస్తావేజు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ టౌన్, సిద్ధార్ధనగర్, పాత పిన్నమనేని పాలీక్లినిక్, జిఇవి రాధా మాధవ్ అపార్టుమెంట్సు, ఫ్లాటు నెం.1412, డోరు నెం.60-9-10 కాపురస్తుడు తాకాశి పుల్లేశ్వరరావు గారి కుమారుడు తాకాశి వెంకట రమేష్‌బాబు అను నేను ది.03-03-2026వ తేదీన తమిళనాడు, కాంచీపురం జిల్లా, పడప్పాయి (పాత తంబరం సబ్‌రిజిస్ట్రారు) ఆఫీసులో నెం.6865/1983గా రిజిష్ట్రీ కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజు మరికొన్ని కాగితములు కలిగిన కవర్‌ను బండికి తగిలించుకొని సూర్యారావుపేట నుండి విజయవాడ సివిల్ కోర్టుకు వెళ్లు సందర్భంలో మార్గమధ్యంలో జారి పడిపోయినవి. వెంటనే చుట్టుప్రక్కల ఎక్కడ వెదకిననూ ఒరిజినల్ ఇంటి కాగితములు కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజులు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9885414999

### దస్తావేజులు పోయినవి

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ టౌన్, గుణదల, గాంధీజీ కాలనీ, డోరు నెం.49-3-65 కాపురస్తుడు ఆలమూరి సీతారామయ్య గారి కుమారుడు ఆలమూరి సాంబశివరావు అను నేను మచిలీపట్నం సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో ది.09-01-1987న రిజిష్ట్రీ కాబడిన నెం.118/1987 దఖలు దస్తావేజు మరియు మైలవరం సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో ది.16-6-1988 రిజిష్ట్రీ కాబడిన నెం.922/1988రు గల దఖలు దస్తావేజులతోపాటు మరికొన్ని కాగితములు కలిగిన కవర్‌ను బండికి తగిలించుకొని మా ఇంటి వద్ద నుండి మాచవరంలో జిరాక్సు తీయించుకునేందుకు వెళ్లు సందర్భంలో ది.05-03-2026వ తేదీన మార్గమధ్యంలో జారిపడిపోయినవి. వెంటనే చుట్టుప్రక్కల ఎక్కడ వెదకిననూ ఒరిజినల్ ఇంటి కాగితములు కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజులు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, నదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9246753399

## మరువలేని మహా మనిషి కేఎన్ఆర్

- ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ సి. శ్రీనివాస్ బాబా
- ఘనంగా మాజీ జడ్పీ చైర్మన్ కేఎన్ఆర్ 70వ జయంతోత్సవం.



**విజయవాడ, మార్చి 12 (వార్తాప్రభ) :** బీసీ వర్గాలకు మరువలేని మహామనిషి కృష్ణాజిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దివంగత కుక్కల నాగేశ్వరరావు అని ప్రముఖ హైకోర్టు న్యాయవాది, తిరుపతి తిరుమల దేవస్థాన స్టాండింగ్ కౌన్సిల్ సి శ్రీనివాస్ బాబా పేర్కొన్నారు. కృష్ణాజిల్లా మాజీ చైర్మన్ దివంగత డా. కుక్కల నాగేశ్వరరావు 70 వ జయంతోత్సవ సందర్భంగా హైకోర్టు మాజీ ఏజీపీ డొక్కు కోటేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి స్వయంకృషితో అత్యున్నత స్థాయికి ఎదిగిన కె.ఎన్.ఆర్. ఎంతోమంది యువతి, యువకులకు ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. చిరుద్యోగి గా విశాఖపట్నం వెళ్ళిన ఆయన వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే "ఎస్కే షిప్పింగ్ సంస్థ"ను స్థాపించారన్నారు. తాను ఎదగడమే కాక స్వయంకృషితో ఎదిగే అనేక మందికి ఆర్థిక, అంగ బలం, తోడ్పాటు అందించిన అద్వితీయ వ్యక్తిత్వం కె.ఎన్.ఆర్. దే అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి వ్యాపారంలో ఎదిగిన తన కులాన్ని మర్చిపోకుండా బీసీ, యాదవ సంఘ కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా నిలిచారని పేర్కొన్నారు. కృష్ణాజిల్లా నుంచి విశాఖకు ఎవరు వెళ్లినా వెంటనే ఆదరించి తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన మహనీయుడు కేఎన్ఆర్ అని పేర్కొన్నారు. ఒంగోలు గిత్తల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధ కన పరిచే కేఎన్ఆర్ "ఉత్తమ గో సంరక్ష అవార్డు" అందుకున్నారన్నారనీ ఘన నివాళులు అర్పించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ గా అద్వితీయంగా పనిచేసిన కేఎన్ఆర్ దేశంలోనే కృష్ణా జిల్లాలో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోరిపర్తి సాంబశివ రావు, తేజా గురునాథ్ బాబు, సాయి రవి తేజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## యుద్ధం ముగిసిందా? లేక ఇప్పుడే మొదలైందా?..

పశ్చిమాసియాలో ఇరాన్‌తో సాగుతున్న యుద్ధం ఇప్పుడు కేవలం రణరంగంలోనే కాదు.. అమెరికా అధికార వర్గాల మధ్య 'మాటల యుద్ధం'గా మారింది. ఒకవైపు అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతుంటే, మరోవైపు చమురు ధరలు చుక్కలను తాకుతున్నాయి. అమెరికా మాత్రమే కాకుండా భారత్ వంటి అనేక దేశాలు గ్యాస్ కొరతతో, చమురు నిల్వపై గందరగోళంతో సతమతమవుతున్నాయి. ఈ క్లిష్ట సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఎఫ్‌బీఐ ఇరాన్ విషయంలో భిన్నమైన వాదనలు వినిపించడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.'నేను ఎప్పుడైనా ముగించగలను!' యుద్ధం ఎప్పుడు ముగుస్తుందనే ప్రశ్నకు సమాధానంగా ట్రంప్ తనదైన శైలిలో స్పందించారు. 'ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకోవడానికి లేదా నాశనం చేయడానికి మాకు ఇక ఏమీ మిగిలి లేదు. ఇప్పటికే ప్రతిదీ పూర్తయింది.' అని ప్రకటించారు. అంటే, ఇరాన్ సైనిక శక్తిని పూర్తిగా నిర్వీర్యం చేశామని, వారు ప్రతీకారం తీర్చుకునే స్థితిలో లేరని ట్రంప్ భావిస్తున్నారు. అమెరికా సంపూర్ణ సైనిక అధికారంతో తాను ఎప్పుడైనా ఈ యుద్ధానికి ముగింపు పలకగలననే ఆత్మవిశ్వాసం ఆయన మాటల్లో కనిపిస్తోంది.అయితే, ట్రంప్ చేసిన ఈ ప్రకటనకు ఎఫ్‌బీఐ నుంచి వచ్చిన కమ్యూనికేషన్ పూర్తి విరుద్ధంగా ఉంది. పశ్చిమ తీరం వెంబడి ఇరాన్ సంభావ్య క్షిపణి దాడులకు పాల్పడే అవకాశం ఉందని, దీనికి సిద్ధంగా ఉండాలని ఎఫ్‌బీఐ అమెరికా పరిపాలనా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. ఇరాన్ తన సుదూర క్షిపణులతో నేరుగా అమెరికా తీర ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకుంటుందని దర్యాప్తు సంస్థ స్పష్టం చేసింది. ట్రంప్ 'శత్రువు ఖతమైపోయాడు' అని చెబుతుంటే, ఎఫ్‌బీఐ మాత్రం 'శత్రువు ప్రతీకారానికి సిద్ధమవుతున్నాడు' అని హెచ్చరించడం గమనార్హం. ఈ వైరుధ్యానికి కారణం? అమెరికా వంటి అగ్రరాజ్యంలో అధ్యక్షుడు, దర్యాప్తు సంస్థల మధ్య ఇలాంటి భిన్నమైన అభిప్రాయాలు ఉండడం వెనుక రాజకీయ, వ్యూహాత్మక కారణాలు ఉండవచ్చు. రాజకీయ కోణంలో పరిశీలిస్తే.. యుద్ధంలో విజయం సాధించామనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ట్రంప్ తన రాజకీయ బలాన్ని పెంచుకోవాలని చూస్తూ ఉండవచ్చు. స్టాక్ మార్కెట్ కుప్పకూలుతున్న తరుణంలో, ఇన్వెస్టర్లలో భరోసా నింపడానికి ఆయన 'అంతా ముగిసిపోయింది' అని చెబుతూ ఉండవచ్చు. . నిఘా వర్గాల ఏమంటున్నాయి.. ఎఫ్‌బీఐ వంటి సంస్థలు కేవలం క్షేత్రస్థాయి నిఘా సమాచారం ఆధారంగా పని చేస్తాయి. ఇరాన్ రహస్య కదలికలు లేదా క్షిపణి మోహరింపుల గురించి వారికి అందిన సమాచారం ప్రకారం అప్రమత్తం చేస్తున్నారు. నిఘా వర్గాల దృష్టిలో శత్రువు ఎప్పుడూ అంత సులభంగా లొంగిపోడు. అంతర్జాతీయ మార్కెట్లపై ప్రభావం ఈ గందరగోళం వల్ల చమురు మార్కెట్లు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. ఇరాన్ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియని అనిశ్చితి వల్ల భారత్ వంటి దేశాల్లో గ్యాస్ సరఫరా పరిమితమైంది. ఒకవేళ ఎఫ్‌బీఐ చెప్పినట్లుగా అమెరికా తీరంపై దాడి జరిగితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఊహించని దెబ్బ తినే ప్రమాదం ఉంది. ట్రంప్ మాటలను నమ్మి అప్రమత్తత తగ్గించాలా? లేక ఎఫ్‌బీఐ హెచ్చరికలను నమ్మి భద్రతను పెంచాలా? అనే విషయంలో అగ్రరాజ్య యంత్రాంగం సతమతమవుతోంది. దేశాధ్యక్షుడు, ప్రధాన దర్యాప్తు సంస్థ ఒకదానికొకటి విరుద్ధంగా ఉండడం వింత మాత్రమే కాదు.., ప్రమాదకరం కూడా.. ఒకవేళ ఇరాన్ నిజంగానే ప్రతీకారానికి సిద్ధమైతే, ట్రంప్ ధీమా అమెరికాకు శాపంగా మారవచ్చు. అదే సమయంలో, ఎఫ్‌బీఐ హెచ్చరికలు కేవలం అత్యంత జాగ్రత్త కోసం చేస్తున్నవి కూడా కావచ్చు. ఏది ఏమైనా, ఈ యుద్ధం పర్యవసానాలు సామాన్య భారతీయుడి వంటింటి బడ్జెట్ నుంచి ప్రపంచ కుబేరుల స్టాక్ మార్కెట్ వరకు అందరినీ వణికిస్తున్నాయి. ఈ వైరుధ్యాలు తొలగి, యుద్ధం ఎప్పుడు శాంతియుతంగా ముగుస్తుందో వేచి చూడాలి.

## కాలంతో నడుద్దాం - విలువలతో ఎదుగుదాం!




మారుతున్న కాలంతో పాటు మనము మారాలి
వచ్చే ప్రతి మార్పును సాదరంగా ఆహ్వానించాలి
స్తబ్దతను వీడి నిరంతరం ముందుకు సాగాలి
కొత్త ఆశయాల బాటలో పయనం సాగించాలి!!
ఆధునిక పోటీ ప్రపంచంలో ఎప్పుడూ అప్డేట్ అవ్వాలి
కొత్త విద్యలు, నైపుణ్యాలను సొంతం చేసుకోవాలి
సాంకేతికతను అందిపుచ్చుకుని పరుగు తీయాలి
విజయ శిఖరాలను అధిరోహించి తీరాలి!!
కేవలం డబ్బుంటే సరిపోదు, మనిషిగా ఎదగాలి
సంపదతో పాటు ముఖ్యంగా విలువలను సంపాదించాలి
నిజాయితీ, క్రమశిక్షణలను ఆభరణాలుగా మార్చుకోవాలి
నలుగురిలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందాలి!!
స్వార్థాన్ని వీడి వెలుగులు పంచే దీపం కావాలి
సమాజ సేవలో నీవు సైతం ఒకరు కావాలి
కష్టాల్లో ఉన్నవారికి చేదోడుగా నిలవాలి
నీ వంతు సాయంతో అందరిలో స్ఫూర్తి నింపాలి!!
నేటి కృషితోనే రేపటి భవిష్యత్తును నిర్మించాలి
నీ అడుగు జాడలు పది కాలాలు నిలిచిపోవాలి
లోకానికి నీవు ఒక మంచి సందేశం కావాలి
మానవత్వమే నీ అసలైన గెలుపు అని చాటాలి!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని

# డివైడర్ల పైన, ఫుట్ పాత్ వద్ద, వీధుల్లో ఉన్న నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ మార్చి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డివైడర్ల పైన, ఫుట్ పాత్ వద్ద, వీధుల్లో ఉన్న నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా వేముల శ్యామలాదేవి రోడ్డు, సీతారాంపురం, సాంబమూర్తి రోడ్డు, గవర్నర్ పేట, పూర్ణానందం పేట, అయోధ్య నగర్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పూర్ణానందంపేట, మామిడికాయ పాక ప్రాంతాలన్నీ పర్యటించి అక్కడున్న నిరాశ్రయుల వసతి గృహాన్ని పరిశీలించి, అక్కడ వసతులను పూర్తిస్థాయిలో కల్పించాలని, డివైడర్ల పైన, ఫుట్పాట్ల వద్ద, వీధుల్లో ఉన్న నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించే విధంగా యు. సి. డి విభాగం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహానికి వచ్చిన తర్వాత వారికి సరైన అవగాహన కల్పించి, నైపుణ్యత కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వేముల శ్యామలాదేవి రోడ్డు సీతారాంపురం వద్దున్న విజయవాడ నగరపాలక సంస్థ మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని మరుగుదొడ్లన్నీ మరమ్మతులు లేకుండా చూసుకోవాలని, వసతుల్లో ఏమైనా లోపాలు ఉంటే వెంటనే వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, మరుగుదొడ్ల నిర్వహణ పనులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. తదుపరి గవర్నర్పేట, వెహికల్ డిపో వద్దన్న ఔటఫాల్ డ్రైన్, డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్ ను పరిశీలించారు. డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ కెపాసిటీ పెంచి మురుగునీరు ప్రవాహంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అయోధ్య నగర్ వద్ద గల అన్న క్యాంటీను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న ప్రజలతో మాట్లాడి అన్నా క్యాంటీన్లో ఉన్న వసతులు, నిర్వహణ, ఆహారం నాణ్యత, ఎలా ఉంది వంటి అంశాలపై అడిగి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రజలు అన్ని బాగున్నాయని చెప్పగా సంతృప్తి చెందారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, సూపరిండెంటింగ్ ఇంజనీర్ చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) ఎం. విజయలక్ష్మి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ.శ్రీధర్, డిసిపి చంద్రబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె.శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, బయాలజిస్ట్ కామేశ్వరరావు, సి.డి.ఓ శ్రీకాంత్, పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరా లో ఎటువంటి సమస్యలు తలెత్తనివ్వకూడదు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మార్చి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**త్రాగునీటి సరఫరా లో ఎటువంటి సమస్యలు తలెత్తనివ్వకూడదని, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం శాఖధిపతులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో నగరంలో త్రాగునీటి సరఫరా లో ఎటువంటి సమస్యలు తలెత్తనివ్వకూడదని, ఎమినిటీలు, అసిస్టెంట్ ఇంజనీర్లు, డిప్యూటీ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పర్యవేక్షణ ఇంజనీర్లు మరియు చీఫ్ ఇంజనీరు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నచో వెంటనే గమనించి సమస్యను పరిష్కరించాలని, ప్రతి వీధిలో త్రాగునీటి సరఫరా జరుగు సమయంలో త్రాగునీటి పరీక్షలు కచ్చితంగా నిర్వహించాలని, కొండ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని, అందుకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని, సమస్యతో ప్రజలు బాధపడక ముందే సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, అందుకు ప్రతిరోజు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే తప్ప త్రాగునీటి సమస్యలు పరిష్కరించబడవని అన్నారు. ప్రజల నుండి ఎక్కువగా రంగు మారిన నీరు పై ఫిర్యాదులు వస్తున్నాయి ఎందుకని అధికారులను ప్రశ్నించగా, కృష్ణా నదిలో ఆల్గే ఏర్పడటం వల్ల క్లోరినేషన్ను రెండుసార్లు చేస్తున్నందున నీటి రంగు మారుతుందని చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ చెప్పారు. ప్రజల నుండి ఎటువంటి సమస్యనైనా పరిష్కరించి ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు త్రాగునీటి సరఫరాలో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

# ఎల్వోసీ పత్రాలు అంద చేత...

**విజయవాడ పశ్చిమ మార్చి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భవానిపురం 40 వ డివిజన్ కు చెందిన గోరంట్ల లక్ష్మీ బ్రెయిన్ హేమరేజ్ తో బాధ పడుతోంది.. ఆమెకు సర్జరీ కోసం 16 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.. అంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆమె పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయాన్ని సంప్రదించింది.. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆమెకు వైద్య కోసం 16,00,000/- రూపాయలు సాయం చేయాలంటూ సీఎం రిలీఫ్ ఫండ్ కు లేఖ రాసారు.. దీనికి సంబంధించిన ఎల్వోసీ ను బాధితురాలి కుటుంబ సభ్యులకు అంద చేశారు.. భవానిపురం 43 వ డివిజన్ కు చెందిన షేక్ నాసర్ బీ గుండె కు సంబంధించిన సమస్యతో బాధ పడుతోంది. ఆమెకు సర్జరీ చేయాలని, అందుకు కాను 4,69,000/బి రూపాయలు వ్యయం అవుతుందని వైద్యులు సూచించారూ. ఆమె ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ను సంప్రదించింది.. ఆయన ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి విషయాన్ని తీసుకు వెళ్లారు.. ఎమ్మెల్యే సుజనా సీఎం రిలీఫ్ ఫండ్ కోసం లేఖ రాసారు. దీనికి సంబంధించిన ఎల్వోసీ పత్రాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులకు అంద చేశారు . కార్యక్రమంలో ప్రత్తిపాటి శ్రీధర్, 40 వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు చిన సుబ్బయ్య, 41 వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు సంతోష్ కుమార్..జనసేన నాయకుడు గౌరీ శంకర్, 43 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు మోరుబోయిన రాంబాబు, జనసేన అధ్యక్షడు కోటేశ్వరరావు తదితరులు పాల్గొ నారు...



# ప్రతి నెలా పేదలకు అన్నదానం చేస్తున్న ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు...

**కళ్ళే లలిత ట్రస్ట్ ద్వారా పేదలకు అన్నదానం.**
**365రోజులూ.... చలివేంద్రం..**

**విజయవాడ పశ్చిమ మార్చి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కళ్ళే లలిత వీధిలో 52నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం. నిర్వస్తున్నారుఅన్నార్తులకు అండగాకళ్ళే లలిత ట్రస్ట్ ద్వారా పేదలకు ప్రతి నెల అన్నదానం నిర్వహిస్తున్నామని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు .అజిత్ సింగ్ నగర్కళ్ళే లలిత వీధిలో గత 51నెలలు నుండి ప్రతి నెల పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఇందులో భాగంగానే గురువారం పేదలకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు.సింగ్ నగర్ ప్రాంతంలో స్వర్గీయ కళ్ళే లలిత జ్ఞాపకార్థం, కళ్ళే లలిత వీధిలో ప్రతి నెల అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ట్రస్ట్ డైరెక్టర్లు సేవలు ఎనలేనిదని అన్నారు.స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 51నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేదలకు ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదల ఆకలి తీర్చాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల వారికి బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మిముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్,చందన సురేష్,ప్రసాద్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



**..365రోజులు చలివేంద్రం..**ఎండ, చలి, వాన అనే కాలాలు లేకుండా 365రోజులు (సంవత్సరం) పాటు పాదచారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.శుద్ధి చేసిన ప్యూరి ఫైడ్ నీటిని పాదాచారులకు అందజేస్తున్నామని అన్నారు.

# సమస్యలు లేని ఆదర్శ కాలనీలే తన లక్ష్యం



**ప్రత్యేక శ్రద్ధతో కాలనీలలో మౌలిక సదుపాయాల పనులు పూర్తికి కృషి జరుగుతుంది.**
**--కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి,మార్చి 12 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్, నెహ్రూనగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక చొరవతో పనులు చేపడుతున్నామని తెలిపారు. పలు కాలనీలలో ప్రజల వినతులు,స్థానిక సమస్యలను పరిగణలోకి తీసుకుని అత్యవసర ప్రాంతాల్లో ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు.ఏళ్ల క్రితం నిర్మించిన ఓపెన్ నాలాల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వాటి స్థానంలో ఆర్‌సీసీ పైప్‌లైన్ వేయించి శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.కాలనీలలో మౌలిక వసతులు కల్పించి సమస్యలేని ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ డిజీఎం శ్రీహరి,మాజీ కౌన్సిలర్ రాజేశ్వర్‌తో పాటు పలువురు నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై ఉగాది, శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**విజయవాడ పశ్చిమ మార్చి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రి పై 19.03.2026 నుండి 28.03.2026 వరకు జరిగే - శ్రీ పరాభవ నామ సంవత్సర వసంత నవరాత్రులు,ఉగాది వేడుకలు, పుష్పార్చనలు,శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం, శ్రీ రామ పట్టాభిషేకం కార్యక్రమములు అత్యంత ఘనంగా జరిగేలా అన్ని విభాగాల అధికారులు చర్యలు తీసుకోవాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వికె శీనానాయక్ ఆదేశించారు.గురువారం ఉదయం దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ )వారితో కలిసి వసంత నవరాత్రులు గురించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఉగాదినాడు జరిపే పంచాంగ శ్రవణం, సాయంత్రం వెండి రథోత్సవం, పుష్పార్చన ఆర్జిత సేవల నిమిత్తం భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేయాలని చైర్మన్ ఆదేశించారు.అదే విధంగా వసంత నవరాత్రులు అనంతరం తేది. 29.03.2026 నుండి 05.04.2026 వరకు జరిగే చైత్రమాస కళ్యాణ బ్రహ్మోత్సవాలు సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రతీ రోజు నిర్వహించే వాహన సేవలు, ఆఖరు రోజు నిర్వహించే నదీ విహార కార్యక్రమంకు తగ్గట్టుగా ఈ ఏడాది వినూత్నంగా చేసేలా ప్రణాళిక రూపొందించాలని ఇంజినీరింగ్, ఫెస్టివల్ అధికారులను ఈవో ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైదిక కమిటీ సభ్యులు కోట ప్రసాద్, స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ, వి.శ్రీధర్ శర్మ, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రంగారావు, ఏ ఈ ఓ లు బివి రెడ్డి, పి. చంద్రశేఖర్, కె. గంగాధర్, ఈ ఈ శ్రీమతి ఎల్. రమ తదితరులు పాల్గొన్నారు.

# 40 వ,డివిజనులో ఘనంగా ఇఫ్తార్ విందు





**విజయవాడ పశ్చిమ మార్చి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక 40వ డివిజన్ లోని పున్నమి ఘాట్ సమీపంలో గల మొహమ్మదీయ మస్జిద్ నందు గురువారం ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వైసిపి మైనారిటీ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ బడేమియా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు హాజరయ్యారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐకమత్యంతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు యర్రడ్ల ఆంజనేయ రెడ్డి, మొహమ్మద్ ఇర్ఫాన్, హయత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# 47 వ,డివిజనులో ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



**విజయవాడ పశ్చిమ మార్చి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం 47వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం లో డివిజన్ అధ్యక్షులు మరియు సింహాచల ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు కూరాకుల నాగ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం కేక్ కటింగ్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రెసిడెంట్ నాగ మాట్లాడుతూ పేదల పెన్నిధి ఆరోగ్యశ్రీ ప్రధాత అపర భగీరధుడు సంక్షేమ రథసారథి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం తట్టుకోలేక అసువులు బాసిన అభిమాన కుటుంబాలకు అండగా తండ్రి ఆశయాలు సాధనకై ఢిల్లీ పెద్దల అహంకారానికి అడ్డుగా ఆనాడు ఓదార్పు యాత్రతో రూపుదిద్దుకొని ఒకసారి అధికారం చేపట్టి ఎన్నో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదేనని రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల సంస్థలు రాష్ట్ర ఎన్నికల్లో గెలిచి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా పశ్చిమ నియోజకవర్గంలో అఖండ మెజారిటీతో గెలిపించుకొని ఇక్కడ వెలంపల్లి. శ్రీనివాసరావు ని మంత్రిని చేసేటందుకు పార్టీ నాయకులు కార్యకర్త అభిమానులు కృషి చేస్తున్నారన్నారు



# ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అనుమసముద్రంపేట మార్చి 12 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏ.ఎస్.పేట లోని బస్టాండ్ సెంటర్ లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు ఏ.ఎస్.పేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి ఏ.ఎస్.పేట మండల జడ్పిటిసి సభ్యురాలు పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ సూచనల మేరకు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పులిమి వెంకట రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి కీర్తిశేషులు స్వర్గీయ వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ కేకును కట్ చేసి నాయకులు కార్యకర్తలు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించిన సమయంలో రాష్ట్రాన్ని వెలుగు బాటలో నడిపించాలని పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి 2011 మార్చి 12న వైఎస్సార్ సీపీని ప్రారంభించినట్లు తెలిపారు.పార్టీ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని 2019 ఎన్నికల్లో కొత్త చరిత్రనే సృష్టించారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు.ప్రజలకు ఏ అవసరం వచ్చినా వైఎస్ఆర్సిపి అండగా నిలుస్తుందని తెలిపారు.ప్రతి ఒక్క కార్యకర్త ఇప్పటి నుంచే ఒక సైనికుడిలా పార్టీ అభివృద్ధికి పనిచేసి రాబోయే ఎన్నికల్లో తిరిగి వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందానీ భాష, మండల వైఎస్ఆర్సిపి నాయకులు అంబవరపు కోటిరెడ్డి అయితా వెంకటేశ్వర్లు నాయుడు పి ఖాదర్ మాజీ మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రియాజ్ అహ్మద్ జకీర్ బ్రహ్మారెడ్డి హుమయూన్ రమణయ్య కే శ్రీనివాసులు షేక్ రంతుల్లా నేలపాటి శ్రీనివాసులు నాయుడు మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు?.

### 16వ వసంతంలోకి అడుగుపెట్టిన పార్టీ.. పేర్ని కిట్టు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు.



**మచిలీపట్నం మార్చి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా మచిలీపట్నం కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గురువారం కోలాహలంగా మారింది. వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, పార్టీ నాయకులు పేర్ని కిట్టు (పేర్ని కృష్ణమూర్తి) ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. పార్టీ స్థాపించి విజయవంతంగా 15 ఏళ్లు పూర్తి చేసుకుని, 16వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన శు భసందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నేతలు ఘన నివాళులు అర్పించారు. ?ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగర మేయర్, స్థానిక కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణుల నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మారుమోగింది.?పేర్ని కిట్టు ప్రసంగం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు కార్యకర్తలు పడుతున్న శ్రమను పేర్ని కిట్టు కొనియాడారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడటమే వైఎస్ఆర్సిపి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ?వందలాది మంది అభిమానుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు మచిలీపట్నంలో వైఎస్ఆర్సిపి కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

## జనసేన సభ్యత్వాలకు విశేష స్పందన ప్రతి కార్యకర్తకు ఇది భరోసా ఎమ్మెల్సీ జయమంగళ



**మండవల్లి మార్చి 12 (వార్తా ప్రభ)** జనసేన పార్టీ అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు కైకలూరు నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ఆధ్వర్యంలో మండవల్లి మండలంలోని పులపర్రు, లోకుమూడి గ్రామాల్లో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ, జనసేన సభ్యత్వం ప్రతి కార్యకర్తకు కేవలం సభ్యత్వం మాత్రమే కాకుండా ఒక భరోసా అని అన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే ప్రధాన బలం అని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి సభ్యత్వం పొందడం సంతోషకరమని తెలిపారు.రాబోయే రోజుల్లో కైకలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలపర్చేందుకు ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాన్న గొప్ప పలుకులు

పని చేస్తే శ్రద్ధగా
చదువుకుంటే బుద్ధిగా
సత్ఫలితాలు ఖాయము
జీవితమిక హాయిగా
మనసుంటే శుద్ధిగా
వృత్తిలోన యుక్తిగా
మేలు కదా చూడగా
పదిమందికి స్ఫూర్తిగా
అందరితో మంచిగా
స్నేహానికి చిహ్నంగా
ఉంటేనే మేలుగా
భవిత ఇక నీదేగా
మాటలన్ని పొదుపుగా
ఉద్రేకాలు అదుపుగా
ఉంచుకుంటే మంచిది
జీవితాల్లో మేలది



**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

## గ్యాస్ కొరత అంటూ అసత్య ప్రచారాలు నమ్మవద్దు

- అవసరాలకు సరిపడా అందుబాటులో గ్యాస్ సిలిండర్లు
- తాసిల్దార్ వై వెంకటేశ్వర్లు

**ఇబ్రహీంపట్నం, మార్చి 12(వార్తా ప్రభ ప్రతినిధి):** పశ్చిమాసియా సంక్షోభ ప్రభావంతో దేశంలో ఎల్పీజీ కొరతపై అంటూ జరుగుతున్న ప్రచారంపై, అసత్య ప్రచారాలను నమోదు అని కోరారు ఇబ్రహీంపట్నం తాసిల్దార్ వై వెంకటేశ్వర్లు.పుకార్లకు ఎవరూ ప్రాధాన్యత ఇవ్వొద్దని తెలిపారు. అవసరాలకు తగినంత ఎల్పీజీపై సరఫరా ఎప్పట్లా 2.5 రోజుల్లోనే రీఫిల్ డెలివరీ జరుగుతుందని తెలిపారు. ఆందోళనతో రీఫిల్స్ అధిక బుకింగ్ తో అనవసర ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని హెచ్చరించారు.వినియోగదారులకు అందరికీ గ్యాస్ అందుబాటులో ఉంది అని తెలిపారు.మండలంలోని అందరూ గ్యాస్ డీలర్లు ను నిన్న సమావేశపరిచి వినియోగదారులు ఎటువంటి ఇబ్బంది పడకుండా చూడాలని తెలిపారు. గ్యాస్ సరఫరా విషయమై ఏమైనా ఇబ్బందులకు



గురి అయితే వినియోగదారులు తనకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## జయభేరి పార్క్ కాలనీలో అక్రమ 'గ్యారేజీ' కలకలం: అధికారుల కూల్చివేతలు లెక్కలేవా?

- 8 కమర్షియల్ షట్టర్లు, భారీ షెడ్డుతో అక్రమంగా గ్యారేజ్ నిర్మాణం.
- గతంలో అధికారులు కూల్చినా.. మళ్లీ పాత పద్ధతిలోనే పనులు ప్రారంభం.
- మున్సిపల్ నిబంధనలు బేఖాతరు - కాలనీ వాసుల తీవ్ర ఆగ్రహం!







**కొంపల్లి మార్చి 12 (వార్తాప్రభ) :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జయభేరి పార్క్ కాలనీలో అక్రమ నిర్మాణదారులు రెచ్చిపోతున్నారు. మున్సిపల్ అధికారుల హెచ్చరికలను, కూల్చివేతలను ఏమాత్రం ఖాతరు చేయకుండా వాణిజ్య సముదాయాల నిర్మాణాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. నివాస ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా 8 కమర్షియల్ షట్టర్లు, ఒక భారీ షెడ్డుతో కూడిన గ్యారేజీ నిర్మిస్తుండటం ఇప్పుడు స్థానికంగా పెను సంచలనంగా మారింది.



**కూల్చినా తగ్గని మొండితనం!** ఈ అక్రమ కట్టడాల వ్యవహారంపై గతంలోనే స్థానికులు ఫిర్యాదు చేయడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి, ఆ నిర్మాణాలను కూల్చివేశారు. అయితే, అధికారులు వెనుదిరిగిన కొద్ది రోజులకే యజమానులు మళ్లీ పాత పద్ధతిలోనే, ఎటువంటి అనుమతులు లేకుండానే నిర్మాణ పనులు మొదలుపెట్టారు. ఒకసారి కూల్చివేసినా మళ్లీ అదే స్థలంలో భారీ గ్యారేజీని నిర్మించడం వెనుక ఎవరి అండదండలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రశాంతమైన జయభేరి పార్క్ కాలనీలో ఈ గ్యారేజీ మరియు వాణిజ్య షట్టర్ల వల్ల భవిష్యత్తులో పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. గ్యారేజీల వల్ల వచ్చే శబ్ద కాలుష్యం, కాలుష్యం వల్ల నివాసితుల ఆరోగ్యం దెబ్బతింటుందని వారు వాపోతున్నారు.

## మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలకం ఎంపీపీ రామిశెట్టి



**ముదినేపల్లి మార్చి 12 (వార్తా ప్రభ)** మహిళల్లో గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని హెచ్‌డీఎస్ కమిటీ చైర్మన్, ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) రామిశెట్టి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఉదయం ముదినేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి)లో నిర్వహించిన గర్భాశయ క్యాన్సర్ నివారణ హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా మహిళల్లో పెద్ద ఆరోగ్య సమస్యగా మారిన సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. బాలికల ఆరోగ్యాన్ని కాపాడే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అంతకుముందు పీహెచ్ సీ పరిసరాలను పరిశీలించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచనలు చేశారు.మహిళలు ఆరోగ్యపరంగా ఎదుర్కొంటున్న క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులను నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం అవసరమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయడం ద్వారా గర్భాశయ క్యాన్సర్‌తో పాటు అనేక రకాల క్యాన్సర్లను నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, పీహెచ్సీ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ జడ్పీ చైర్మన్ కుక్కల నాగేశ్వరరావు జయంతి.



**మచిలీపట్నం,మార్చి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కీర్తిశేషులు కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దివంగత కుక్కల నాగేశ్వరరావు జయంతి సందర్భంగా గురువారం స్థానిక ఆనంద ఆశ్రమంలో పళ్ళు, స్వీట్లు బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం నాయకులు పచ్చిపెట్టారు. ఈ సందర్భంగా బందరు నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు పల్లపాటి చినబాబు మాట్లాడుతూ బి. సి.,యాదవ సంఘ కార్యక్రమాలకు కొండంత అండగా కుక్కల. నాగేశ్వరరావు నిలిచారన్నారు.అంతే కాక జడ్పీ చైర్మన్ గా కృష్ణాజిల్లా అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోరిపర్తి రాము, ఆరేపు లక్ష్మణ కుమార్, దేవన బోయిన వెంకట కృష్ణారావు, నీల పాల రామకృష్ణ, డొక్కు మల్లికార్జునరావు, తోట నాంచారయ్య మొదలగు యాదవ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్రమంత్రి కావూరి కు గారికి జంపాల సీతారామయ్య నివాళులు



**ఇబ్రహీంపట్నం, మార్చి 12(వార్తా ప్రభ ప్రతినిధి):** మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివ రావు మరణంపై తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. హైదరాబాద్ లోని సాంబశివరావు నివాసంలో పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జంపాల సీతారామయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ కావూరి సాంబశివరావు రైతు కుటుంబంలో జన్మించి కృషి, పట్టుదలతో ఉన్నత రాజకీయ స్థానాలను అధిరోహించిన నాయకుడయారని, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన ఆయన జిల్లాలో సామాజిక సేవకు ఆద్యుడిగా నిలిచారని కొనియాడారు.ప్రత్యేకంగా రైతుల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిచిరస్మరణీయమని జంపాల తెలిపారు. ఆయన మృతి రాష్ట్రానికి తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నూతన సీఐ కు జనసైనికుల శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం, మార్చి 12(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ నూతన సిఐగా బదిలీపై వచ్చిన సుబ్రహ్మణ్యం ను గురువారం నాడు జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్ సిఐను శాలువాతో సత్కరించి... వెంకటేశ్వర స్వామి మెమొంటో ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాంతి భద్రతలు పరిరక్షించాలని, స్థానికంగా సమస్యలను వారికి వివరించారు. తప్పకుండా అందరి సహకారంతో క్రైమ్ రేట్ తగ్గింపుకు, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సీఐ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో , జనసేన పార్టీ నాయకులు నాని, యశ్వంత్, శ్రీనివాసరావు, హరీష్, కోటేశ్వరావు, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## థైరాయిడ్ పరీక్ష పరికరం అందుబాటులోకి తీసుకు రావాలని డిఎంఈ కి వినతి పత్రం- బీసీ సంఘం.



**మచిలీపట్నం మార్చి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్ర రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు (డి. ఎం. ఇ.) జి.రఘునందన్ ను గురువారం విజయవాడలోని ఆయన కార్యాలయం లో కృష్ణాజిల్లా బి.సి సంక్షేమ సంఘ అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆ సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో థైరాయిడ్ పరీక్ష పరికరం నిరుపయోగంగా ఉందని సత్వరమే దాన్ని అందుబాటులోకి తెచ్చి పేద రోగులకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని గత నెల 18వ తేదీన డి. ఎం. ఇ కి ఆయన కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చామని అన్నారు. సమస్యను అర్థం చేసుకున్న డా.రఘునందన్ వెంటనే సంబంధిత పరికరాన్ని అందుబాటులోకి తీసుకురావడం పట్ల సుబ్రమణ్యం హర్షం వ్యక్తం చేశారు. సమస్యను సత్వరమే పరిష్కరించినందుకు డి.ఎమ్.ఈ కి కృతజ్ఞత పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ బీ.సీ నాయకులు ఆయనను దుశాలువా, పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భోగిరెడ్డి సుభాని, చేబోయిన కోటేశ్వరరావు, బి. శేషు, ఎం. పవన్, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరి అండ్రాజు శ్రీనివాసరావు



**కలిదిండి మార్చి 12 (వార్తా ప్రభ)** గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం 15 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మూలలంక ఆరోగ్య ఉపకేంద్రం వద్ద డాక్టర్ శ్రీమతి షేక్ నస్రీన్ మరియు ఆరోగ్య సిబ్బందితో కలిసి హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అండ్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో రాష్ట్రంలో 3.45 లక్షల మంది బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందిస్తున్నట్లు తెలిపారు.సాధారణంగా రూ.4 వేల వరకు ఖరీదు చేసే ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా మూడు నెలల పాటు అందిస్తున్నందున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.డాక్టర్ షేక్ నస్రీన్ మాట్లాడుతూ,హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని చెప్పారు. బాలికల తల్లిదండ్రులు బాధ్యతగా ముందుకు వచ్చి తమ పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించాలని కోరారు.అలాగే ప్రజలందరూ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, ఎవరికి ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ఆరోగ్య ఉపకేంద్రానికి వచ్చి అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు బండి లక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి కావూరి...

● సునాయాసంగా గెలుపొందే రాజకీయ దిగ్గజం కావూరి... ● ఐదు సార్లు లోక్ సభకు ప్రాతినిధ్యం వహించిన రాజకీయ దిట్ట.... ● న్యూఢిల్లీ సుప్రీం కోర్టు ప్రముఖ న్యాయవాది మురళి వెల్లడి...



**గుడ్లవల్లేరు,మార్చి 12 (వార్తాప్రభ) :** పేదల పక్షపాతిగా కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ కావూరి సాంబశివరావు పేద వర్గాల గుండెల్లో చెరగని ముద్ర వేశారని న్యూఢిల్లీ సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది, మెండు రూరల్ డెవలప్మెంట్ అధినేత మెండు మురళి కొనియాడారు. గురువారం అయన విలేకరులతో మాట్లాడుతూ కావూరి పేద వర్గాలకు ఎంతో మేలు చేశారని చెప్పేందుకు తానే నిదర్శనమని పేర్కొన్నారు. కావూరి సాంబశివరావు తయారు చేసిన ఎంతోమంది శిష్యులలో తాను కూడా ఒకడినని చెప్పుకోవడానికి ఎంతో గర్వపడుతున్నానని తెలిపారు. ఆయన ఎన్నిసార్లు ఎన్నికల్లో నిలబడినా... సుమాయాసంగా విజయం సాధించే వారిని చెప్పారు. తెలుగు రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారన్నారు. విద్యార్థి దశ నుంచి కేంద్ర మంత్రి వరకు ఘన విజయాలు సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందని వివరించారు. ఆయన ఇంజనీరింగ్ చదివినా... రాజకీయాలపై మక్కువతో కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజా జీవితంలోకి అడుగు పెట్టారన్నారు. అంచెలం చెలుగా ఎదిగిన ఆయన మొత్తం ఐదుసార్లు ఎంపీగా గెలుపొందారని చెప్పారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్ర జౌళిశాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారని పేర్కొన్నారు. ఐదు దశాబ్దాల రాజకీయ ప్రయాణం 8, 9, 12, 14, 15వ లోక్ సభలకు ఆయన ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన వరకు కాంగ్రెస్ లో అత్యంత ప్రభావవంతమైన నేతగా ఉన్న ఆయన 2014 తర్వాత బీజేపీలో చేరారని చెప్పారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా పారిశ్రామికంగా... వ్యాపారవేత్తగా ఎన్నో విజయాలు సాధించిన ధీశాలి కావూరి సాంబశివరావు అని కొనియాడారు. కుల, మత, రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఆయన సహాయ సహకారాలు అందించేవారని అన్నారు. ఒక్క తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా దేశ స్థాయిలో, ప్రపంచ వ్యాప్తంగా సుపరిచితమైన ఉన్నత వ్యక్తి కావూరి అని మురళి కొనియాడారు.

# జి.కొండూరులో అక్రమంగా నిల్వ చేసిన 5.1 టన్నుల పి.డి.ఎస్ బియ్యం సీజ్

## డీలర్ పైన 6ఎ కేసు నమోదు చేసి సివిల్ సప్లై జిల్లా ఉన్నతాధికారులు





**విజయవాడ,మార్చి 12 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు గ్రామం లో చౌక దుఖానము నెం.0609003కు చెందిన డీలర్ ప్రక్క ఇంటిలో అక్రమంగా నిల్వ చేసిన 5.1 టన్నుల పి.డి.ఎస్ బియ్యం ను సీజ్ చేసినట్లు జిల్లా సివిల్ సప్లై అధికారి (డి ఎస్ వో )పి.వాణి మంగళవారం తెలిపారు.జిల్లా కలెక్టర్ వారి కార్యాలయములో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నకు ఒక వ్యక్తి ఫోన్ ద్వారా జి.కొండూరు మండలం మరియు జి. కొండూరు గ్రామము నందు చౌక దుఖానము నెం. 0609003కు చెందిన డీలర్ ప్రక్క ఇంటి నందు పి.డి.ఎస్ బియ్యము నిల్వ ఉంచినట్లు సమాచారము ఇవ్వడంతో సదరు సమాచారమును పరిగణం లోకి తీసుకుని ఏ.ఎస్.వో, ఆర్ ఐ లతో వెళ్ళి తనికీ చేయగా 102 బస్తాలు సుమారు 5.1 టన్నుల పి. డి.ఎస్ బియ్యము పట్టుకుని సదరు డీలర్ పైన 6ఎ కేసు నమోదు చేయడం జరిగిందని వాణి తెలియజేశారు. షాప్ ను సీజ్ చేయాల్సిందిగా జి.కొండూరు మండలం సివిస్ డిటి టి.మాధవి ని ఆదేశించిన్నట్లు ఆమె వెల్లడించారు.

# పీఎం కిసాన్ నిధులు విడుదల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తమ్మిరెడ్డి




**అమలాపురం,మార్చి 12 (వార్తాప్రభ) :** అమలాపురం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తమ్మిరెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ,మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ 2019 ఫిబ్రవరి నుంచి రైతుల ఖాతాలో నేరుగా ప్రతి సంవత్సరం మూడు విడతలుగా నేరుగా సన్న,చిన్న కారు రైతులుకు పెట్టుబడి సాయంగా ఉపయోగపడేలా రూ.6 వేలు రైతులు ఖాతాలోకి వేయడం జరుగుతుందని, అందులో భాగంగా ఇప్పటికే 21 విడతలుగా వేస్తూ 7 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పీఎం కిసాన్ నిధి ఈ నెల 13 వ తేదీన శుక్రవారం అస్సాం రాష్ట్రంలో గౌహతి నుంచి 22 వ విడత 9 కోట్ల మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2 వేలు చొప్పున వారి ఖాతాలలోకి జమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 41 లక్షల మంది ఈ పథకానికి లబ్ధిదారులుగా ఉన్నారన్నారు. ఎవరికైతే ఈ పథకం అమలు కానీ రైతులు ఉన్నారో పీఎం కిసాన్ పోర్టల్ లో ఒక సారి చెక్ చేయించుకుని ఈ కేవీసీ చేయించుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారని అన్నారు. ఇంకమ్ ట్యాక్స్ ఉన్నవారికి ఈ పథకం వర్తించదన్నారు. ఆధార్ కార్డు, ఎకౌంట్, ఫోన్ నంబర్ లు లింక్ చేసుకుని ఈ పథకానికి లబ్ధిదారులు అవ్వాలని అన్నారు. గత బడ్జెట్లో కంటే ఈ బడ్జెట్లో వ్యవసాయానికి 7% పెరిగింది ,రూ.1.63 లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు.మన ప్రాంతానికి కొబ్బరి, కౌలు రైతులను ప్రోత్సహించడం జరుగుతుంది. మన దేశంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, జిల్లా ఉపాధ్యక్షులు మాలే శ్రీనివాస్ నగేష్, గనిశెట్టి వెంకటేశ్వరరావు, చొల్లంగి త్రినాధ్, జిల్లా కార్యదర్శి రమా వర్మ, పార్లమెంట్ మాజీ ఇంచార్జి ఇళ్ల సత్యనారాయణ, డీవీఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



**పెనుగంచిప్రోలు,మార్చి 12 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు పట్టణం లో ఘనంగా యువజన శ్రామిక రైతు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. మహానేత వైఎస్ఆర్ చూపిన మార్గం జగన్ నాయకత్వం 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో, జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరావు ఆధ్వర్యంలో ప్రజల నమ్మకాన్ని సంపాదించిందని ఎంపీపీ మార్కపూడి గాంధీ తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండల కేంద్ర కార్యాలయం నందు పెనుగంచిప్రోలు పట్టణ పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల శంకర్ ఆధ్వర్యంలో యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైసీపీ సీనియర్ నాయకులు జడ్పీటీసీ సభ్యులు ఊట్ల నాగమణి,ఊట్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం, పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసి,చిరంజీవి నల్లబోతుల కౌశిక్ తో కేక్ కట్ చేయించి కార్యకర్తలకు, నాయకులకు పార్టీ ఆవిర్భావ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే పార్టీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలిచిందని, రైతులు, మహిళలు, విద్యార్థులు, పేదల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వమని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ప్రజల గడప వద్దకు చేరిందని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న నాయకత్వం జగన్ దేనని అన్నారు.పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకుడికి, ప్రతి అభిమానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల కోస పేదల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రయాణం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తూ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు , ఎన్టీఆర్ జిల్లా దాసరి కులం సాధికార కమిటీ జిల్లా అధ్యక్షురాలు మరియు మాజీ బిసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి , జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు చేని రాంబాబు , జిల్లా కార్యదర్శి గడాటి పెద్దోడు , నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు దేరేంగుల శ్రీను , నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు మండెం రామారావు ,మండల సోషల్ మీడియా కన్వీనర్ నల్లబోతుల వెంకటేష్ , మండల యువజన విభాగం అధ్యక్షులు కోయ బాబీ , మండల ఎస్సి సెల్ అధ్యక్షులు బొడ్డు రవి , మండల వాలంటీర్ విభాగం అధ్యక్షులు గజెం నాగేంద్ర , మండల మహిళా విభాగం అధ్యక్షురాలు దామాల శిరీష , గ్రామ రైతు విభాగం అధ్యక్షులు బిందెల నాగేశ్వరావు ,మండల వైసీపీ నాయకులు లక్కిరెడ్డి కోటిరెడ్డి ,యువజన విభాగం అధ్యక్షులు మల్లెబోయిన సైదులు , గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షులు చింతామల రాంబాబు ,పట్టణ ప్రధాన కార్యదర్శి బొజ్జ సాయి , మండల ఎస్సి సెల్ కార్యదర్శి తుమ్మల రమణ , పంద్రకోలా శ్రీను ,8 వ వార్డ్ మెంబర్ గుజ్జర్లపూడి, రాంబాయి,ఉదయ్ బాబు , గ్రామ విద్యార్థి విభాగం తూము గోపి , గ్రామ వాలంటీర్ విభాగం అధ్యక్షులు చాట్ల బన్ను , గ్రామ ప్రచార విభాగం అధ్యక్షులు వేముల గోవర్ధన్ ,దార వెంకటేశ్వర్లు , మండల యువజన విభాగం ఉపాధ్యక్షులు చేని .మహేష్ ,నందిగామ రవి , చేని.రాజేష్ ప్రత్తిపాటి నవీన్ ,మండల బిసి సెల్ ప్రధాన కార్యదర్శి యేసు హుస్సేన్ , చింతమాల రవి కిరణ్ , చింతమాల హరి , షేక్ నూరు , చాట్ల గోపీచంద్ ,సోషల్ మీడియా కార్యదర్శి చేని రాజేష్ ,భూక్యా గోపాల స్వామి ,దారేల్లి రాజ్ కుమార్ , దుర్గ ,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# రాష్ట్ర దశ దిశను మార్చిన పార్టీ వైసిపి

● మాజీ శాసనసభ్యులు డా: మొండితోక జగన్మోహనరావు

● నియోజకవర్గంలో ఘనంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నందిగామ,మార్చి 12 (వార్తాప్రభ) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పదహారవ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్ర కార్యాలయం మరియు కంచికచర్ల పట్టణంలో వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ పార్టీ జెండాను మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరిగ్గా 15 ఏళ్ల క్రితం 2011 మార్చి 12న వైయస్ఆర్ జిల్లా ఇడుపులపాయలో వైయస్ సమాధి వద్ద ఒక్కడితో మొదలై తిరుగులేని శక్తిగా ఆవిర్భవించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్ర దశ, దిశను మార్చిందన్నారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఒంటి చేత్తో అధికారంలోకి తెచ్చిన ఉమ్మడి రాష్ట్ర సీఎం గా ప్రజలకు ఎనలేని సంక్షేమాన్ని అందించి రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేసి మరల 2009 ఎన్నికల్లో రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి అదే ఏడాది హెలికాప్టర్ ప్రమాదంలో మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మృతి చెందడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆ విషాద వార్త ఈ రాష్ట్రాన్ని శోకసంద్రంలో ముంచింది. ఆ మహనీయుడి మరణాన్ని తట్టుకోలేక ప్రాణాలు వదిలిన వందలాదిమంది కుటుంబాలను పరామర్శించాలని, ఆయన అభిమానులకు అండగా ఉండాలని ఆనాడు వైయస్ జగన్ వేసిన ముందడుగు ఈ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావానికి దారితీసిందని తెలిపారు.దేశ చరిత్రలో సామాజిక న్యాయానికి సిసలైన నిర్వచనం చెప్పిన పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని సామాజికవేత్తలు సైతం ప్రశంసించే విధంగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి విశ్వసనీయతను చాటుకున్న ఏకైక పార్టీగా నిలిచిందని కొనియాడారు. ప్రజల పక్షాన పనిచేస్తూ నమ్మకం, నిజాయితీ, విలువలు, విశ్వసనీయతతో కొనసాగుతున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన కొనసాగటం సగర్వంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామ సభ నిర్వహించిన ఇంచార్జ్ ఆర్డీవో శ్రీదేవి







**కంకిపాడు / పెనమలూరు,మార్చి 12 (వార్తాప్రభ) :** పెనమలూరు నియోజకవర్గం, పెనుమలురు మండలం చోడవరం గ్రామం , సచివాలయంలో, మరియు కంకిపాడు మండలం మద్దూరు గ్రామంలో ఉయ్యూరు ఇంచార్జ్ ఆర్డిఓ శ్రీదేవి మరియు పర్యావరణ శాఖ ఈ ఈ శ్రీనివాస్ , ఆధ్వర్యంలో ఇసుక ర్యాంపు పర్యావరణ అనుమతులు ఇచ్చే విషయమై ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు , ఇసుక క్వారీ వల్ల గ్రామంలోని రోడ్లపై ఇసుకపడి వాహనదారులు ప్రమాదవ జరుగుతున్నాయని, నదిలో ఎక్కువ లోతు తవటం వలన నీటి బోర్లు వాటరు తక్కువగా వస్తుందని, వ్యవసాయ భూమి కోతకు గురవుతుందని,మత్స్యకార కుటుంబాలకు ఉపాధి లేకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అందువలన సొసైటీగా వారిని మత్స్యకార సంఘానికి (కుటుంబాలకు ) ఇవ్వాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామస్తులకి ఎంప్లాయిమెంట్ మరియు గ్రామానికి ఎటువంటి ఆదాయము లేదని, రవాణా దారులు మరియు కాంట్రాక్టర్స్ ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని మరియు వారి యొక్క సమస్యలను వినతి పత్రం ద్వారా గ్రామస్తులు అధికారులకు అందజేశారు.

# పోలియో రహిత సమాజమే లక్ష్యం: డా. కల్యాణ్ చక్రవర్తి

● రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇచ్చాపురం నుండి విజయవాడ వరకు సైకిల్ యాత్ర

● నూజివీడు శ్రీ శారద పాఠశాలలో విద్యార్థులకు అవగాహన





**నూజివీడు,మార్చి 12 (వార్తాప్రభ) :** పోలియో మహమ్మారిపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించాలనే సత్సంకల్పంతో చేపట్టిన సైకిల్ యాత్ర గురువారం నూజివీడు పట్టణానికి చేరుకుంది. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుండి విజయవాడ వరకు సైకిల్ యాత్ర నిర్వహిస్తున్న కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వై. కల్యాణ్ చక్రవర్తి బృందం పట్టణంలోని శ్రీ శారద పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ శారద విద్యాసంస్థల అధినేత కుప్పాల శంకర్ వైద్య బృందానికి సాదర స్వాగతం పలికి, విద్యార్థులకు వారిని పరిచయం చేశారు. అనంతరం డా. కల్యాణ్ చక్రవర్తి విద్యార్థులతో మాట్లాడుతూ.. పోలియో వైరస్ ఎలా వ్యాపిస్తుంది, దాని వల్ల కలిగే అనర్థాలు మరియు నివారణా చర్యల గురించి వివరించారు. దేశాన్ని పోలియో రహితంగా ఉంచడంలో భావి భారత పౌరులైన విద్యార్థుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు. వైద్య బృందం చేపట్టిన ఈ సాహసోపేతమైన యాత్రను మరియు వారి సామాజిక స్పృహను విద్యార్థులు, ఉపాధ్యాయులు చప్పట్లతో అభినందించారు. ఈ కార్యక్రమంలో శారద విద్యాసంస్థల కరస్పాండెంట్ రాధిక, ప్రిన్సిపాల్ ఎం. ఇశ్రాయేలు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చివరగా వారి సైకిల్ యాత్ర విజయవంతం కావాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

# లెప్రసి రోగులకు అండగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్

## లెప్రసీ ఆసుపత్రి భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు





**రామచంద్రపురం,మార్చి 12 (వార్తాప్రభ) :** రామచంద్రపురంలోని లెప్రసీ వ్యాధిగ్రస్తులు చేస్తున్న ఆందోళనకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అండగా నిలిచారు. లెప్రసీ రోగుల ఆసుపత్రి నిర్మాణం కోసం దానం చేసిన భూమిని కొందరు అన్యాక్రాంతం చేస్తున్నారంటూ లెప్రసీ వాళ్ళు చేస్తున్న శిబిరాన్ని సందర్శించి, వారి సమస్యలు అడిగి తెలుసుకుని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రామచంద్రపురంలో గల లెప్రసీ ఆసుపత్రి కి సంబంధించిన భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరుతూ కుష్టి వ్యాధిగ్రస్తుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా స్థానిక లెప్రసీ ఆసుపత్రి ఎదుట శిబిరాన్ని ఏర్పాటు చేసి ధర్నా, ఆందోళన నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులతో కలిసి శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యను విన్నవిస్తూ టి ఎల్ ఎం సంస్థకు చెందిన లెప్రసి ఆసుపత్రిని పునః ప్రారంభించి, లెప్రసీ రోగులకు వైద్య సేవలు అందించాలని, ఆ భూముల్లో ఉన్న చెట్లను నరికి అక్రమంగా తరలించుకుపోయిన నిందితులపై చర్యలు తీసుకోవాలని, భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలని, ఈ ఆవరణలో ఉన్న చర్చి ని తెరిపించాలని వాసంశెట్టి సత్యం కు విన్నవించగా స్పందించిన వాసంశెట్టి సత్యం స్థానిక తహసిల్దార్ బండి మృత్యుంజయరావు, మున్సిపల్ కమిషనర్ కెవి రాజు, అటవీశాఖ అధికారులతో మాట్లాడారు. అక్రమంగా తరలించకపోయిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, 22 (ఖ) లో ట్రస్టు భూములు పరిరక్షించాలని కోరారు. అలాగే ఈ విషయాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తక్షణమే తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తాను అన్నారు. వారం రోజులు లోగా డిమాండ్ లన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తానని వాసంశెట్టి సత్యం హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. తమ సమస్యల పట్ల స్పందించిన వాసంశెట్టి సత్యంకు కుష్టువ్యాధిగ్రస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ నాయకులు, కుష్టి వ్యాధిగ్రస్తుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి -కె.సిహెచ్. సూరిబాబు



**జి.కొండూరు,మార్చి 12 (వార్తాప్రభ) :** ఈ రబీ సీజన్ (2025-26)కి సంబంధించి జి.కొండూరు మండలంలో పంట నమోదు చేసిన రైతుల జాబితాను అన్ని రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శించటం జరిగిందని,ఈ జాబితాలో ఏమైనా మార్పులు లేదా అభ్యంత రాలు ఉంటే సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి తెలియజేయాలని స్థానిక మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్ సూరి బాబు గురువారం తెలిపారు.మొక్కజొన్న- 2076 ఎకరాలు, 1521 ఎకరాలు వరి పంట నమోదు చేసినట్లు వెల్లడించారు.రైతు సేవా కేంద్రాలలో సామాజిక తనిఖీ కొరకు జాబితా ప్రదర్శించటం జరిగిందని పేర్కొన్నారు.ఈనెల 14 వ తారీకు లోపల సరిచేసుకోవాలని ఏవో రైతుల కు సూచించారు.తుది జాబితా (2025-26 రబీ సీజన్) ఈనెల 15వ తారీఖున రైతు సేవ కేంద్రాల్లో ప్రదర్శించడం జరుగుతుందని తెలియ జేశారు.

# వంట గ్యాస్ బ్లాక్ మార్కెట్ చేపడితే కఠిన చర్యలు - జేసీ అపూర్వ భరత్




**కాకినాడ, మార్చి 12 (వార్తాప్రభ) :** వంట గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్ చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) అపూర్వ భరత్ డీలర్లను హెచ్చరించారు. అత్యవసరంగా ఇంటి అవసరాలకు మాత్రమే గ్యాస్ బండను అందించాలని ఆదేశాలు జారీ చేసినట్లు జేసీ వెల్లడించారు. గురువారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జేసీ డీఎస్ఓ ఆర్ఎస్ఎస్ సత్యనారాయణ రాజుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. గ్యాస్ కంపెనీలైన ఐఓసీఎల్, హెచ్పిసిఎల్, బిపిసిఎల్ కంపెనీలు కాకినాడ జిల్లాలో గ్యాస్ బండ్లను అందిస్తుందన్నారు. బుకింగ్ చేసుకున్న వారికి 72 గంటల్లోగా రాని పక్షంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 88869 03691కి ఫోన్ చేయాలని సూచించారు ముఖ్యంగా కుటుంబ అవసరాలకే గ్యాస్ ఆన్ ది ఇవ్వాలని, వాణిజ్య అవసరాలకు పరిస్థితిని బట్టి అందిస్తామని జేసీ అపూర్వ భరత్ చెప్పారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం, కొంగంచెర్ల
## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 3/2026 తేది. 12.03.2026

కృష్ణాజిల్లా, పెడన మండలం, కొంగంచెర్ల గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.20.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు అవసరం | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు అవసరం | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 3) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- లోయ ఊహ**
**సర్పంచ్**
**కొంగంచెర్ల గ్రామ పంచాయితీ**

**సం/- జల్లా యుగంధర్**
**కార్యదర్శి**
**కొంగంచెర్ల గ్రామ పంచాయితీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం, పెనుమల్లి
## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 3/2026 తేది. 12.03.2026

కృష్ణాజిల్లా, పెడన మండలం, పెనుమల్లి గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.20.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 3) | కార్యాలయ స్వీపర్ కమ్ అటెండర్ ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- గరికపాటి రామానాయుడు**
**సర్పంచ్**
**పెనుమల్లి గ్రామ పంచాయితీ**

**సం/- కరీముల్లా**
**కార్యదర్శి**
**పెనుమల్లి గ్రామ పంచాయితీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం, చోడవరం
## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 3/2026 తేది. 12.03.2026

కృష్ణాజిల్లా, పెడన మండలం, చోడవరం గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.20.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | స్వీపర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 3) | పారిశుద్ధ్య పనులు చేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- గజ్జల సుధ**
**సర్పంచ్**
**చోడవరం గ్రామ పంచాయితీ**

**సం/- జల్లా యుగంధర్**
**కార్యదర్శి**
**చోడవరం గ్రామ పంచాయితీ**

# మెరిట్ విద్యార్థికి భవాని మ్యూచువల్ కోఆపరేటివ్ సొసైటీ వితరణ



**పెడన,మార్చి 12 (వార్తాప్రభ) :** పేదరికం చేత ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటూ చదువుకుం టున్న విద్యార్థినికి విజయవాడ లోని భవాని మ్యూచువల్ కోఆపరేటివ్ సొసైటీ వితరణ చూపింది. చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన డొక్కు లక్ష్మీ ప్రియాంక బీటెక్ సిఎస్ఇ మొదటి సంవత్సరం మంగళగిరి లోని వివిఐటీ యూనివర్సిటీ లో చదువుకుంటుంది. గత సంవత్సరం ఇంటర్మీడియట్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందింది.తండ్రి పూర్ణచంద్రరావు మరణించడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ఈ విషయాన్ని గమనించిన పెడన నియోజకవర్గం యాదవ యువత నాయకుడు కొలుసు చందు యాదవ్ తన మిత్ర బృందం ఆధ్వర్యంలో ఫండ్ సమీకరణకు నడుము బిగించారు. పెడన నియోజకవర్గ యాదవులు వాట్స్ యాప్ గ్రూప్ ద్వారా పిలుపునివ్వగా అనేకమంది స్పందించారు. అలాగే విజయవాడకు చెందిన భవాని మ్యూచువల్ కోఆపరేటివ్ సొసైటీ యజమాని కుందేటి రమేష్ తన వంతు సాయంగా 25 వేల రూపాయలను ప్రకటించడమే కాకుండా ఆయన శ్రీమతి పావనీ ద్వారా విద్యార్థినికి గురువారం స్వయంగా అందజేశారు. రమేష్ ఉదారతను పలువురు అభినందించారు.

# నిన్న మనది.... నేడు వాళ్ళది.. రేపు మళ్ళీ మనదే....

## వైసిపి ఆవిర్భావ సభలో కార్యకర్తలకు ధైర్యం చెప్పిన ఉప్పాల రాము

**పెడన,మార్చి 12 (వార్తాప్రభ) :** అధికారం ఎవరికి శాశ్వతం కాదని నిన్న మనదైతే నేడు వాళ్ళదని రేపు మనది అని నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ ఉప్పాల రాము జోష్యం చెప్పారు. పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం నాడు స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాము మాట్లాడారు. ప్రపంచంలోనే శక్తివంతమైన నాయకురాలుగా వెలుగుతున్న సోనియాగాంధీని ఎదిరించిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఎన్టీ రామారావు తర్వాత పార్టీ పెట్టి అనతి కాలంలోనే ముఖ్యమంత్రి అయిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అని చెప్పారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేశారు.తొలుతు వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాలలో ఉన్న వైయస్సార్ విగ్రహాలకు కూడా నాయకులు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మైలా రత్నకుమారి గరికపాటి రామానాయుడు వెలివల చినబాబు వేముల సురేష్ కటకం ప్రసాద్ సమ్మెట జయవర్ధన్ బండారు మల్లి మహమ్మద్ ఖాజా కొండవీటి నాగబాబు మదాసు బాబురావు గోరిపర్తి రవి ఊసా సత్యం పేరిశెట్టి నాగరాజు తుమ్మా శ్రీను మెరుగుమల వెంకటేశ్వరావు మట్టా గురునాదం మెట్ల గోపి వన్నం రామారావు పిచ్చిక సతీష్ మెట్ల గోపి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కృత్తివెన్నులో ఘనంగా వైసిపి 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు....



**కృత్తివెన్ను,మార్చి 12 (వార్తాప్రభ) :** కృత్తివెన్నులో గురువారం వైసిపి 16 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెడన వైసిపి ఇన్చార్జి ఉప్పాల రాము ఆదేశానుసారం మండల వైసీపీ కన్వీనర్ జల్లా భూపతి జడ్పిటిసి మైల రత్నకుమారి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులగం సుబ్రహ్మణ్యం మండల మాజీ కన్వీనర్ వైదాని వెంకటరాజు మాజీ సర్పంచ్ కొక్కిలిగడ్డ బాబ్జి సాయి సత్యనారాయణ ఉమామహేశ్వరరావు చంద్రయ్య సురేష్ తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.....

# కూనసాని వంశీ జ్ఞాపకార్థం వాటర్ కూలర్ బహుకరణ....



**కృత్తివెన్ను,మార్చి 12 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండల పరిధిలోని కొమాళ్లపూడి గ్రామపంచాయతీ కార్యాలయానికి కృత్తివెన్ను ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్ వారి తనయుడి వంశీకృష్ణ జ్ఞాపకార్థం వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని పదివేల రూపాయల విలువైన వాటర్ కూలర్ ను గురువారం బహుకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీని పలువురు ప్రశంసించారు....

# ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సస్పెండ్

● హెచ్ఎం వై.జాన్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి

**మైలవరం,మార్చి 12 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,మైలవరం పట్టణం తారకరామ నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు (ఎల్ ఎఫ్ ఎల్) వై.జాన్ సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.గత కొన్ని నెలలుగా పాఠశాల హెచ్ఎం, వంట ఏజెన్సీ మధ్య గొడవలు జరుగుతున్నా యి.ఈ క్రమంలో పాఠశాల హెచ్ ఎం జాన్, ఒక విద్యార్థి తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి, మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేదని ఆరోపిస్తూ ఫోటోలు/వీడియోలు తీయించారనీ దీనివల్ల పాఠశాలలో వివాదాలు తలెత్తాయి. దీంతో మైలవరం మండల విద్యాధికారి మరియు ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారి ఈ నెల 11వ తేదీ బుధవారం పాఠశాలను సందర్శించి ఎంక్వైరీ చేయడం జరిగింది.ఈ ఎంక్వైరీలో హెచ్ఎం జాన్ విధి నిర్వహణ పట్ల అంకితభావాన్ని పాటించడం లోనూ,ప్రభుత్వానికి అపకీర్తి కలిగించని రీతిలో వ్యవహరించడంలోనూ విఫలమయ్యారని అలాగే ఒక ప్రభుత్వ ఉద్యోగికి తగని రీతిలో ప్రవర్తించడం, ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరించాడని గుర్తిస్తూ డి ఈ వొ విద్యాశాఖ ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించడం జరిగింది.ఈ క్రమంలో హెచ్ ఎం జాన్‌పై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా విద్యాధికారి సిఫార్సు మేరకు మరియు ఈ కేసుకు సంబంధించిన పరిస్థితులను పరిగణన లోకి తీసుకుని ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణం లోని తారకరామా నగర్ ఎంపీపీ పాఠశాల హెచ్ ఎం వై.జాన్ (ఎల్ ఎఫ్ ఎల్) ను తక్షణమే సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జరిచేశారు.

తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు లేదా ఆయనపై తలపెట్టిన క్రమశిక్షణా చర్యలు పూర్తయ్యే వరకు ఆయన సస్పెన్షన్‌లోనే కొనసాగుతారని విద్యాశాఖ అధికారి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఆధ్యాత్మిక గురువుల ఆశీస్సులతో గోసేవలో మరో అడుగు!



**పెడన,మార్చి 12 (వార్తాప్రభ) :** శ్రీ లోపాముద్ర గోశాల ప్రతినిధులు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలు శ్రీ పీఠాధిపతి పూజ్యశ్రీ పరిపూర్ణానంద స్వామి వారిని గురువారం దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోశాల నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వారికి వివరించి వారి అమూల్యమైన సూచనలు సలహాలను స్వీకరించారు. గోమాత సంరక్షణలో ఆధ్యాత్మిక గురువుల మార్గదర్శకత్వం మాకు మరింత ఉత్సాహాన్ని, శక్తిని ఇచ్చిందనిహిందూ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు నాదెళ్ల కోటేశ్వరావు అన్నారు.వారి ఆశీస్సులతో శ్రీ లోపాముద్ర గోశాల నిర్మాణ పనులు మరింత విస్తృతం చేస్తామని ఆకాంక్షిస్తున్నామన్నారు

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

## డాగ్ స్క్వాడ్ తో దర్యాప్తు చేపట్టిన పోలీసులు



**పెడన,మార్చి 12 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం రామరాజుపాలెం పోలవరం అడ్డరోడ్డుకు చెందిన పరసా నాగరాజు (42) బుధవారం తెల్లవారుజామున అనుమానాస్పద మృతి చెందాడు. మృతి తో రామరాజుపాలెం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.మృతుడి మెడ వద్ద తాడు గుర్తులు ఉండటంతో ఇది హత్య కావచ్చని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న గూడూరు ఎస్సై దివ్య స్త్రప్రకాశ్ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి డాగ్స్ స్క్వాడ్ తో రంగ ప్రవేశం చేసి మృతుడు బాడీని పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# ఎముకల పటిష్టతకు ప్రాధాన్యత ఇవ్వండి


● నాణ్యమైన ఆహారం తీసుకోవడంలో శ్రద్ధ వహించండి ● లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి





**విశాఖపట్నం,మార్చి 12 (వార్తాప్రభ) :** మానవ శరీరంలో ఎముకలు ప్రధానమైనవని వాటిని సంరక్షించుకోవడం, ఆరోగ్యంగా ఉంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి పెర్కొన్నారు. లీ ఫార్మా మరియు లీ హెల్త్ డొమైన్ సంయుక్తంగా ఆర్.ఎస్. బ్రదర్స్ షాపింగ్ మాల్‌తో కలిసి గురువారం ఉద్యోగుల కోసం ఉచిత ఎముకలు, కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ వైద్య శిబిరం ద్వారా 150 మందికి మేలు జరిగింది.వీరికి హ్యాండ్ గ్రిప్, బిఎమ్ఐ, హెచ్.బి, ఆర్.బి.ఎస్, బి.పి, ఎముక ఖనిజ సాంద్రత, బాడీ కంపోజిషన్ వంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం డాక్టర్ మరియు న్యూట్రిషనిస్ట్ నివేదికలను పరిశీలించి, ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో చేసుకోవాల్సిన మార్పుల గురించి ప్రతిఒక్కరికీ ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ ప్రజలు ప్రతిరోజు తీసుకునే అహారంలో కచ్చితంగా నాణ్యమైన, ప్రోటీన్లతో కూడిన పదార్ధాలు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్లు సరోజిని, జయలక్ష్మి, డాక్టర్ రావు బాబు, న్యూట్రిషనిస్టు మాధురి, క్రాంతి, జీఎన్ఎం భాగ్యలత, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ రీజనల్ మేనేజర్ నవీన్, లీ ఫార్మా లిమిటెడ్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమెరికాలో తెలుగు విద్యార్థి భాను కౌశిక్ అద్వితీయ ప్రతిభ



**విజయవాడ (జి.కొండూరు),మార్చి 12 (వార్తాప్రభ) :** యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యుఎస్ఎ)లోని న్యూజెర్సీలో హైస్కూలు విద్యను అభ్యసిస్తున్న విజయ-ంవాడ కు చెందిన యువకుడు భాను కౌశిక్ మక్కపాటి అద్వితీయ ప్రతిభను కనబర్చారు.అట్లాంటిక్ సిటీలో ఫ్యూచర్ బిజినెస్ లీడర్స్ ఆఫ్ అమెరికా (ఎఫ్‌బిఎల్ఎ) వేదికగా 'ఫ్యూచర్ బిజినెస్ ట్రెండ్స్' అంశంపై నిర్వహించిన సెమినార్‌లో కౌశిక్ ప్రదర్శించిన ప్రజెంటేషన్‌కు మొదటి బహుమతి లభించింది.భవిష్యత్తు ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ మారుతున్న సమాజంలో కృత్రిమమేధ (ఎఐ,ఎంఎల్), డిజిటల్ టెక్నాలజీ, మార్కెటింగ్ లావాదేవీలు, డిజిటల్ కరెన్సీ వంటి అంశాలపైనా సోధాహరణంగా వివరించారు. వ్యాపార అంశాలపై సరికొత్తగా ప్రజెంటేషన్ ఇచ్చారు. 'డబ్బు సంపాదించడానికి చాలా మార్గాలు ఉన్నాయి.త్వరగా సంపాదించాలంటే మాత్రం వ్యాపారం కంటే మంచి మార్గం మరొకటి లేదు. చిన్నదైనా, పెద్దదైనా వ్యాపారం చేసే ముందు కొన్ని విషయాలు ఖచ్చితంగా తెలుసు కోవాలి. నిజాయతీగా, ప్రణాళికా ప్రకారం ముందుకు సాగితే వ్యాపారంలో త్వరగా ఎదిగే అవకాశం ఉంటుంది.ఇప్పుడున్న పెద్ద పెద్ద కంపెనీలన్నీ ఒకప్పుడు చిన్న వ్యాపారంగా మొదలు పెట్టినవే. అయితే సొంతంగా బిజినెస్ మొదలుపెట్టడం కష్టమనిపించినా కొన్ని విషయా లపై అవగాహన పెంచుకోవడం ద్వారా వ్యాపారం లో ఆశించిన స్థాయిలో రాణించొచ్చు. మార్కెట్ రీసెర్చ్, బిజినెస్ స్ట్రక్చర్‌పై సమగ్రంగా తెలిసుండాల్సిందే. వ్యాపారం గురించి పూర్తిగా తెలుసుకున్న తర్వాత విస్తరించడం గురించి ఆలోచించండి. ప్రాథమిక అంశాలు దృఢంగా ఉన్నప్పుడు మాత్రమే వ్యాపార విస్తరణ మంచి ఫలితాలనిస్తుంది' అనే విషయాలను సోధాహరణంగా వివరాలతో సహా ప్రజెంటేషన్ ఇచ్చారు. భాను కౌశిక్ అద్వితీయ ప్రతిభను ఎఫ్‌బిఎల్ఎ ప్రతినిధులు అభినందిస్తూ సన్మానించారు. అమెరికాలోని పలువురు ప్రవాసభారతీ-యులు సైతం భాను కౌశిక్‌కు అభినందనలు తెలియజేశారు.విజయవాడ కు చెందిన ప్రముఖులు కె.వెంకటప్పయ్య రెండో కుమార్తె కుమారుడు భాను కౌశిక్. ఆయన తల్లిదండ్రులు ఆదిలక్ష్మి, శివమూర్తి. చదువులో చురుగ్గా ఉండే కౌశిక్ మంచి వక్త కూడానూ. ఆట, పాటల్లో చురుగ్గా పాల్గంటాడు. హైదరాబాద్‌లోని ఎంఎస్ ప్రసాద్ క్రికెట్ అకాడమీలో భారత జట్టు మాజీ చీఫ్ సెలక్టర్ ఎంఎస్‌కె ప్రసాద్ వద్ద శిక్షణ పొందారు. క్రికెట్ ఆటలో మంచి ప్రావీణ్యాన్ని కనబరుస్తున్నారు. పలు బహుమతులు సైతం గెల్చుకున్నారు. భాను కౌశిక్‌కు ఆశ్రిత, ఆరాధ్య ఇద్దరు సోదరీమణులు కూడా ఉన్నారు. వీరు కూడా చదువులో బాగా రాణిస్తున్నారు. తన మనువడు అమెరికాలో విశిష్టమైన గౌరవాన్ని అందుకోవటం పట్ల తాత కె.వెంకటప్పయ్య సంతోషాన్ని వ్యక్తంచేశారు.

# చీకటి రాత్రులు గడుపుతున్న లైన్స్ క్లబ్ ఏరియా వాసులు



**విస్సన్నపేట,మార్చి 12 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పుట్రెల రోడ్డులో లైన్స్ క్లబ్ ఏరియా ప్రజానీకం మూడు రోజులుగా వీధిలైట్లు వెలగక చీకటి రాత్రులు గడుపుతున్నట్లు సర్వత్రా వినిపిస్తుంది. ఎన్నికల సమయంలోనే కాకుండా ఎన్నికల లేని సమయంలో కూడా రాజకీయ నాయకులు పర్యటిస్తూ ఉంటే ప్రజా సమస్యలు తెలుస్తాయని ఓటర్లకు నాయకులకు మధ్య ఆత్మీయ సంబంధాలు ఏర్పడతాయని నాయకుడు అనే వాడు నిరంతరం ప్రజల మధ్యనే ఉండాలని అదే అసలైన లీడర్షిప్ అని పలువురు అంటున్నారు. తమ కాలనీవాసులు ఎవరు కుళాయి మరియు ఇంటి పన్నులు పెండింగ్ లేరని అలాంటప్పుడు మాకు సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత సంబంధిత అధికారులకు లేదా అని ప్రశ్నిస్తున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం...



**గుడ్లవల్లేరు,మార్చి 12 (వార్తాప్రభ) :** మండలంలోని చంద్రాలలో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఈ ఈ జిబి శ్రీనివాసరావు గురువారం విలేకరులకు తెలిపారు. ఆ గ్రామంలోని విద్యుత్ లైన్ల మరమ్మతులతో పాటుగా లైన్ కు దగ్గరగా ఉన్న చెట్లు తొలగించే పనులు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కావున విద్యుత్ సరఫరా అంతరాయానికి వినియోగదారులందరూ గమనించి సహకరించ వలసిందిగా కోరారు.

# ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలకు అదనపు హంగులతో వైద్యఅవకాశాలకు మెరుగు పరిచేలా కృషి చేస్తున్నాం - ఎమ్మెల్యే బోడే ప్రసాద్



**కంకిపాడు,మార్చి 12 (వార్తాప్రభ) :** కంకిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో 15ఫైనాన్స్ నిధులు 5కోట్ల75లక్షలు నిధులతో నిర్మించే అదనపు భవనానికి శాసనసభ్యులు బోడే ప్రసాద్ , హాస్పిటల్ చైర్మన్ రోహిణి కుమారి , జిల్లా వైద్య అధికారులు, కూటమి నాయకులతో పూజనిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు... ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించిన దాతలు అక్కినేని గోపాలకృష్ణ, సుగుణ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కంకిపాడులో అదనపు భవన నిర్మాణంలో మార్చురీ గది, బ్లడ్ బ్యాంక్,స్టోరేజ్ గది,మీటింగ్ హాల్,వైద్య సిబ్బందికి అదనపు గదులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల్లో నియోజకవర్గంలో 200 కోట్లతో అభివృద్ధి పనులు వేగవంతంగా చేస్తున్నామన్నారు... సమయం,సహనము పాటిస్తే నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు.. ప్రజాప్రయోజనార్థం,అభివృద్ధిపనుల్లో ఆక్రమణల తొలగింపులు చేయాల్సి వచ్చినప్పుడు తొలగిస్తామే కానీ ఏ ఒక్కరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆక్రమణ తొలగించమని తెలిపారు. ఆక్రమణ తొలగించవలసి వచ్చినప్పుడు,అర్హత ఉంటే ప్రత్యామ్నాయం చూపించే తొలగిస్తున్నారు.దీనిని కూడా ప్రతిపక్ష హోదా లేని వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారంటూ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినాక నియోజకవర్గంలో భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాము. గ్రామాల్లో రోడ్లు,డ్రైనేజీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన నిర్మాణాలను పూర్తి చేస్తూ,నూతన నిర్మాణాలు చేస్తున్నామని తెలియచేయడానికి సంతోషిస్తున్నామన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ , కూటమి ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడానికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సిబ్బంది,కూటమి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## ధర్మవీర ఛత్రపతి శంభాజీ మహారాజ్ త్యాగం చిరస్మరణీయం: వారాల వినోద్ కుమార్

**శంభో మహారాజ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు.**
**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ పంపిణీ.**
**నిర్వాన్ గ్రౌండ్‌లో సాయి భరత్ మిత్ర బృందం ఆధ్వర్యంలో కార్యక్రమం.**





**కుత్బుల్లాపూర్, మార్చి 12, (వార్తాప్రభ) :** ఛత్రపతి శివాజీ మహారాజ్ జ్యేష్ఠ కుమారుడు, స్వరాజ్య రక్షకుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ (శంభో మహారాజ్) వర్ధంతిని పురస్కరించుకొని సూరారం కాలనీలోని నిర్వాన్ గ్రౌండ్‌లో నివాళి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. సాయి భరత్ మరియు వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వారాల వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారాల వినోద్ కుమార్ మాట్లాడుతూ.. హిందూ ధర్మ రక్షణ కోసం, స్వరాజ్యం కోసం శంభాజీ మహారాజ్ చేసిన త్యాగం అద్వితీయమని కొనియాడారు. ఆయన జీవితం నేటి యువతకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ పుష్పాంజలి ఘటించారు.

**విద్యార్థులకు అండగా..** ఈ స్మరణ సభలో స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాంక్షిస్తూ, వారికి పరీక్షలకు ఉపయోగపడే ఎగ్జామ్ మెటీరియల్‌ను వారాల వినోద్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఒక వీరుడి వర్ధంతి నాడు ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సాయి భరత్ తో పాటు రాజ్‌కుమార్, నారాయణ, గణేష్, రవి మరియు మిత్ర బృందం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో మెడికల్ క్యాంప్ ప్రారంభించిన మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే.



**ఎల్బీనగర్/వార్తప్రభ ( మార్చి 12):** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కడ్తాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై క్యాంపును ప్రారంభించారు. ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఈ మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా ప్రారంభమైన "గాంధీ శిల్ప బజార్ హస్త కళా ప్రదర్శన"







**శేరిలింగంపల్లి, మార్చి 12 (వారాప్రభ):** మాదాపూర్‌లోని శిల్పారామం లో డెవలప్మెంట్ ఆఫ్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా (న్యూ ఢిల్లీ) మరియు ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో పది రోజుల పాటు నిర్వహించే "గాంధీ శిల్ప బజార్" హస్తకళా ప్రదర్శన గు రువారం ప్రారంభమైం ది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన హస్తకళాకారులు తమ కళాకృతులను ప్రదర్శనలో ఉంచారు. సందర్శకుల కోసం ప్రతిరోజూ ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ ప్రదర్శన అందుబాటులో ఉంటుంది. మధుబని పెయింటింగ్‌లు, గవ్వలతో తయారైన వస్తువులు, బొబ్బిన్ లేస్, టై అండ్ డై ఉత్పత్తులు, తోలు వస్తువులు, కార్పెట్లు, లిప్పోన్ ఆర్ట్, చెరియల్ పెయింటింగ్‌లు, అరటి పీచుతో తయారైన ఉత్పత్తులు, డ్రై ఫ్లవర్స్, హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్ చీరలు, బాతిక్ ప్రింటింగ్ చీరలు, మంగళగిరి చీరలు తదితర హస్తకళా ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ప్రవల్లిక శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో అలరించింది. మామవతు సరస్వతి, అమ్మ నీరాజనం, కొలువై ఉన్నాడే, రామాయణం, శ్రీనివాస తరంగం, శివ పంచాక్షరీ, తాండవ నృత్యకారి, భజమానస వంటి అంశాలను నక్షత్ర, యుక్త, ఆరాధ్య, హంసిని, చిన్మయి, అనన్య, సహస్ర, ఇరా, ఖుషి తదితరులు ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.

# ప్రగతి బాటలో 39వ వార్డు!!

● మార్కెట్ సమస్యలు పరిష్కరిస్తాము ● ఆర్ఓ ప్లాంట్, టాయిలెట్లు, సిసి రోడ్ల నిర్మాణానికి హామీ ● పజా సమస్యలే ప్రాధాన్యం ● రామగుండం మేయర్ మహంకాళి స్వామి



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 12 (వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా గురువారం 39వ వార్డులో మేయర్ మహంకాళి స్వామి పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ తిప్పారపు మానస ఆధ్వర్యంలో మేయర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేయర్ స్థానిక కూరగాయల మార్కెట్‌ను సందర్శించి అక్కడి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లోని త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను కార్పొరేటర్ మానస మేయర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి తక్షణమే ఆర్ఓ ప్లాంట్, టాయిలెట్స్, మార్కెట్ చుట్టుపక్కల ఉన్న రోడ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.

# రామగుండం సిగలో వెలుగుల జిలుగులు!!

● 550 ఎల్.ఈ.డీ. లైట్స్ పంపిణీ చేసిన ఆర్.ఎఫ్.సీ.ఎల్. ● ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం ● మరో వెయ్యి వీధి దీపాల కోసం అధికారులకు మేయర్ విజ్ఞప్తి




**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 12 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగర అభివృద్ధికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్.) బాధ్యతతో సహకరించాలని మేయర్ మహంకాళి స్వామి కోరగా, గురువారం ఆర్.ఎఫ్.సీ.ఎల్. సంస్థ నగరపాలక సంస్థకు 550 ఎల్.ఈ.డీ. లైట్లను అందజేసింది. గతంలో సమర్పించిన ప్రతిపాదనల మేరకు 70 వాట్ల లైట్లు 250, అలాగే 45 వాట్ల లైట్లు 300 మేయర్ సమక్షంలో అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ......పరిశ్రమ ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, ప్రజల సంక్షేమ కార్యక్రమాలకు రామగుండం ఎరువుల కర్మాగారం మరింత తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే 15 రోజుల్లో మరో 70 లైట్లు అందజేస్తామని సంస్థ అధికారులు వెల్లడించగా, మేయర్ మరో వెయ్యి వీధి దీపాల మెటీరియల్ కావాలని కొత్త ప్రతిపాదనలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎఫ్.సి.ఎల్. యూనిట్ హెడ్ బాల సుబ్రహ్మణ్యం మేయర్ మహంకాళి స్వామిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంస్థ అధికారులు సురేంద్ర బాబు, సోమ్ నాథ్, వెంకట్ రెడ్డితో పాటు మున్సిపల్ ఈఈ పి.వి. రామన్, ఏసీపీ శ్రీహరి, ఏఈ రాంజీ తదితరులు పాల్గొన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంత అభివృద్ధిలో భాగంగా ఈ లైట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు.

# సాయి మందిరంలో భక్తిప్రభంజనం!!

● నేత్రపర్వంగా శ్రీ ఆంజనేయస్వామి మహాయాగం ● హనుమాన్ నామ స్మరణతో పులకించిన భక్తులు ● 108 పుణ్య దంపతులతో లోకకల్యాణ హోమం ● వేదమంత్రాల హోరు... ఆధ్యాత్మిక పారవశ్యం ● జనసందోహం.. అన్నప్రసాద వితరణ ● చైర్మన్ కన్నూరి సతీష్ కుమార్





**పెద్దపల్లి/ రామగుండం: మార్చి 12 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం రైల్వేస్టేషన్ ప్రాంతంలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిర 30వ వార్షికోత్సవ వేడుకలు భక్తిపారవశ్యం మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా లోకకల్యాణార్థం, ప్రాంతీయ అభివృద్ధిని కాంక్షిస్తూ నిర్వహించిన "శ్రీ ఆంజనేయస్వామి మహాయాగం" భక్తుల కళ్లకు విందుగా నిలిచింది. బ్రహ్మర్షి గట్టు నరహరి శర్మ అవధాని పర్యవేక్షణలో, గట్టు వెంకటేశ్వర శర్మ, ఆగస్త్య శర్మలతో పాటు కాకినాడకు చెందిన వేద పండితులు మాడుగుల పవన్ శర్మ, చంద్రశేఖర్ శాస్త్రిల మంత్రోచ్చారణల మధ్య యాగశాల ఆధ్యాత్మిక శోభను సంతరించుకోగా, 108 పుణ్య దంపతులు ఈ హోమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఆహుతులు సమర్పించారు. ఈ సందర్భంగా సాయి మందిర చైర్మన్, మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ..... కలియుగ దైవం సాయినాథుని ఆశీస్సులతో ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఏటా ఈ యాగం నిర్వహించడం తమ అదృష్టమని, స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మనాలి రాజ్ ఠాకూర్ దంపతుల ప్రత్యేక సహకారంతో ఈ కార్యక్రమం దిగ్విజయమైందని కొనియాడారు. ముఖ్యంగా రామగుండం అభివృద్ధికి చిహ్నంగా ఎమ్మెల్యే తలపెట్టిన శ్రీ ఆంజనేయస్వామి భారీ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం నిర్విఘ్నంగా పూర్తికావాలని ఈ యాగంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు, యాగం అనంతరం జరిగిన భారీ అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారని తెలిపారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో ప్రముఖ కాంట్రాక్టర్ ఏబీసీ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి కలవేని మల్లేషం, అర్చకులు రాంపెల్లి శ్రీనివాస్ శర్మతో పాటు కె.సాంబయ్య, కె.కె.స్వామి, ఎస్.కోటి, కె.జనార్ధన్, కె.ఉదయ్, ఆర్టీసీ చందు, డి.శ్రీలత, జి.విజయ, స్వరూప, ఎ.శోభ వంటి ప్రముఖులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తజన సందోహం మధ్య జై బోలో హనుమాన్, ఓం సాయి రామ్ నామస్మరణలతో మారుమోగిన ఈ మహాయాగం రామగుండం ఆధ్యాత్మిక చరిత్రలో ఒక మరుపురాని ఘట్టంగా నిలిచిపోయింది.

# కొండయ్య మాస్టారి మరణం.... విద్యారంగానికి తీరని లోటు.

**టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి**



**జవహర్ నగర్, మార్చి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొండయ్య మాస్టారి మరణం విద్యా రంగానికి తీరని లోటు అని, ఆయన సేవలు జవహర్ నగర్, విద్యార్థులకే కాక జిల్లా విద్యారంగానికి తీరని లోటు అని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ కొలకొండయ్య ఇటీవలే అకస్మాత్తుగా మరణించగా ఆయన జ్ఞాపకార్థం గురువారం సంస్మరణ కార్యక్రమ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు చావా రవి హాజరై మాట్లాడుతూ కొండయ్య మాస్టారు జీవితం అజరా మరణమని క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయులుగా వారి సేవలు స్లాగనీయమన్నారు నిరంతరం విద్యార్థుల శ్రేయస్సు గూర్చి ఆలోచిస్తూ విద్యా బోధనలో ముందుండేవారన్నారు. వారి అకస్మిక మరణం విద్యార్థులకు గాక పాఠశాలకు వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు చావా రవి కొండయ్య కుటుంబానికి ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ నుండి ఆరు లక్షల చెక్కును అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించే వ్యవస్థ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు అజాముద్దీన్, టిఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వెంకట్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జయసింహారెడ్డి, మదన్ రెడ్డి, రాకేష్, వందన, రవి, కరుణాకర్, సత్యనారాయణ, ఉపాధ్యాయులు రాజేందర్ ,మల్లికార్జున్ రావు, ఉషారాణి ,వాసా కృష్ణ, మండల విద్యాధికారి నరసింహ, విద్యార్థులు, కొండయ్య మాస్టారు కుటుంబ సభ్యులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి అధికార ప్రతినిధి గా నియమితులైన రవికుమార్ కు అభినందన వెల్లువలు



**శేరిలింగంపల్లి ,మార్చి 12 (వార్తాప్రభ):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన రవికుమార్ యాదవ్‌ను మియాపూర్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఈ పదవి ఇచ్చినందుకు అధిష్టాన వర్గానికి గణేష్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన అండదండలతో మరింత ఉత్సాహంగా పనిచేస్తామని చెప్పారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు మరియు రాబోయే కార్యక్రమాలపై నాయకులు చర్చించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో బీజేపీ నాయకులు ముందుండి పని చేస్తారని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలపరచాలని రవికుమార్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు సారా రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## అయోధ్య నగర్‌లో తొలగిన విద్యుత్ ముప్పు

● కే.యం. ప్రతాప్ చొరవతో నూతన కేబుల్ వైర్ల ఏర్పాటు! ● 11 కేవి వైర్ల వల్ల విద్యుత్ షాక్ ప్రమాదాలు - ● భయాందోళనలో బస్తీ వాసులు. ● విద్యుత్ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించిన కాంగ్రెస్ నాయకులు కే.యం. ప్రతాప్. ● నూతన కేబుల్ వైర్లతో ఊపిరి పీల్చుకున్న ప్రజలు.. ప్రతాప్‌కు ఘన సత్కారం.



**కుత్బుల్లాపూర్, మార్చి 12, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని అయోధ్య నగర్ రోడ్ నెంబర్ 7 బస్తీ వాసుల చిరకాల విద్యుత్ భయం ఎట్టకేలకు తొలగిపోయింది. జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా విద్యుత్ సబ్ స్టేషన్ అధికారులు గతంలో ఏర్పాటు చేసిన 11 కేవి విద్యుత్ వైర్ల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో, బస్తీ వాసులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని వారు రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే.యం. ప్రతాప్ దృష్టికి తీసుకెళ్లారు.

**తక్షణమే స్పందించిన నాయకత్వం** బస్తీ వాసుల విన్నపంపై కే.యం. ప్రతాప్ తక్షణమే స్పందించారు. జీడిమెట్ల విద్యుత్ సబ్ స్టేషన్ ఈడీ ప్రేమ్ కుమార్, ఏఈ ప్రసన్న కుమారిలతో ఆయన స్వయంగా చర్చలు జరిపారు. బస్తీలో ప్రాణాపాయ స్థితిని వివరించి, వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతాప్ విన్నపానికి స్పందించిన విద్యుత్ అధికారులు, ప్రమాదకరంగా ఉన్న 11 కేవి వైర్ల స్థానంలో నూతన ఇన్సులేటెడ్ కేబుల్ వైర్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశారు.

**కే.యం. ప్రతాప్‌కు కృతజ్ఞతల వెల్లువ** తమ సమస్యను పరిష్కరించి ప్రాణ రక్షణ కల్పించినందుకు కృతజ్ఞతగా అయోధ్య నగర్ బస్తీ వాసులు కే.యం. ప్రతాప్ నివాసానికి చేరుకున్నారు. ఆయనను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయోధ్యనగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు మాద రమేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిజిలి శంకర్, అచ్చిబాబు, శరబయ్య, లక్ష్మణ్, అరుణ్ గౌడ్, పురుషోత్తం, కృపాల్ యాదవ్, కరీం, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్ర మంత్రి కావూరి కి ఏం.ఎల్. ఏ.గాంధీ ఘన నివాళి



**శేరిలింగంపల్లి, మార్చి 12 (వార్తాప్రభ):** కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు మృతి పట్ల పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కావూరి సాంబశివరావు మృతి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా నరేష్ జన్మ దిన వేడుక.

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత అనిల్ కుమార్ యాదవ్**





**శేరిలింగంపల్లి, మార్చి 12 (వార్తాప్రభ):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ అనుచరుడు నరేష్ జన్మదినాన్ని గురువారం కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నరేష్‌ను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో పాటు భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహేందర్ (టీంకు), పవన్, అంబు, నాగరాజు, పిల్లి అనిల్, సాయి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.